తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 230

సోమవారం 26, జనవరి 2026

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## జన సంద్రంగా మేడారం

- సమ్మక్క-సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు 6లో
- భక్తులతో కోలాహలంగా మేడారం జాతర -
- పిల్లల భద్రత కోసం రిస్ట్ బ్యాండ్‌లు
- భక్తజనంతో నిండిపోయిన ఆర్టీసీ బస్సులు
- అక్కడే గుడారాలు ఏర్పాటు చేసుకుంటున్న భక్తులు
- ఏఐ ఆధారిత డ్రోన్లతో రక్షణ ఏర్పాట్లు
- రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే దారిలో రిస్ట్ బ్యాండ్ కేంద్రాలు



# వికసించిన పద్మాలు

## పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం- ధర్మేంద్రకు పద్మవిభూషణ్, మమ్ముట్టికి పద్మభూషణ్

- కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికిపద్మ పురస్కారాల ప్రకటన
- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ




ఢిల్లీ, జనవరి 25 (అక్షరగళం):
గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో అసమాన సేవలు అందించిన వారికి తాజాగా పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర, కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించింది. కేరళకే చెందిన కె.టి.థామస్, సాహితీవేత్త పి.నారాయణన్‌కు కూడా పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కళల విభాగంలో ఉత్తరప్రదేశ్‌కు ఎన్.రాజాంకు పద్మవిభూషణ్ ప్రకటించింది.
కేంద్ర ప్రభుత్వం ప్రముఖ గాయని అల్కా యాజ్ఞిక్, మాజీ గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారికి పద్మభూషణ్ ప్రకటించింది. వైద్యరంగంలో తమిళనాడుకు చెందిన కళ్లిపల్లి రామస్వామి పళనిస్వామి, ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కళల విభాగంలో మళయాళం దిగ్గజ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కళల రంగంలో మహారాష్ట్రకు చెందిన పీయూష్ పాండేకు మరణానంతరం పద్మభూషణ్ ప్రకటించింది. సామాజిక సేవారంగంలో తమిళనాడుకు చెందిన ఎస్‌కేఎం మయిలనందన్, కళల రంగంలో కర్ణాటకకు చెందిన శకవర్ధనీ గణేష్‌కు మూడో అత్యున్నత పురస్కారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూసోరేన్‌కు మరణానంతరం పద్మభూషణ్ ప్రకటించిన కేంద్రం, ప్రజావ్యవహారాల విభాగంలో వి.కె.మల్హోత్రాకూ ఇవ్వనున్నట్లు తెలిపింది. వాణిజ్య రంగంలో ఉదయ్ కోటక్, ప్రజా వ్యవహారాల రంగంలో కేరళకు చెందిన వల్లాపల్లి నటేషన్, క్రీడారంగంలో విజయ్ అమృతరాజ్ పద్మభూషణ్ పురస్కారాలకు ఎంపికయ్యారు.
మొత్తం 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం, వారిలో 45 మంది మిగతా.. 2లో

## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది

- 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



ఢిల్లీ, జనవరి 25 (అక్షరగళం):
రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతు న్నామని స్పష్టం చేశారు. మిగతా.. 2లో

## ఉగ్ర ముప్పు హెచ్చరికలు

- ఢిల్లీలో హై అలెర్ట్



ఢిల్లీ, జనవరి 25 (అక్షరగళం):
భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు (జనవరి 26, సోమవారం) సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వేల సంఖ్యలో పోలీసులను మోహరించారు. దేశ రాజధాని ఢిల్లీని నిఘా నీడలోకి తెచ్చారు. ఉగ్రముప్పు హెరేపు (జనవరి 26, సోమవారం) గణతంత్ర దినోత్సవ వేడుకలుచ్చరికలతో ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించారు. కర్తవ్య పథే ఏఐ పరికరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఈసారి రిపబ్లిక్ డే వేడుకల్లో సిట్టింగ్ ఎన్ క్లోజర్లకు గంగా, గోదావరి, యమున తదితర నదుల పేర్లను పెట్టారు. భద్రతను పటిష్టం చేసిన ఢిల్లీ పోలీసులు.. ఏఐ ఆధారిత స్మార్ట్ గ్లాసెస్, అత్యాధునిక ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించనున్నారు. అనుమాని తులను గుర్తించ దంలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషించనుంది.

**చరిత్రలో తొలిసారిగా..**
అన్ని సీసీటీవీ కెమెరాలను మిగతా.. 2లో

## భారత ఉత్పత్తులు నాణ్యతకు ప్రతీకలు

- 2026 తొలి మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ
- 130వ మన్‌కీ బాత్ కార్యక్రమం- స్టార్టప్ ఇండియా కార్యక్రమం ప్రారంభమై పది సంవత్సరాలు పూర్తైన సందర్భంగా యువతపై ప్రశంసలు



ఢిల్లీ, జనవరి 25 (అక్షరగళం):
తయారీ రంగంలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పేలా సంకల్పిం చాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భారతీయ ఉత్పత్తులు అత్యుత్తమ నాణ్యతకు మారుపేరుగా నిలవాలని చెప్పారు. 130వ 'మన్ కీ బాత్' ప్రసంగంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. పదేళ్ల క్రితం 2016లో ప్రారంభమైన దేశ స్టార్టప్ ప్రయాణంలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న యువత కృషిని ఆయన ప్రశంసించారు. భారత ఆర్థిక మిగతా.. 2లో

## ట్రంప్ దెబ్బకు ఇరాన్ విలవిల...

- బంకర్‌లోకి సుప్రీం లీడర్ ఖమేనీ..
- చిన్న కుమారుడికి బాధ్యతల అప్పగింత!
- అమెరికా దాడి చేస్తుందనే భయంతో ఖమేనీ రక్షణకు అధికారుల ఏర్పాట్లు
- టెహ్రాన్‌లోని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలింపు



ఇరాన్: అగ్రరాజ్యం అమెరికా దాడులు చేస్తుందనే భయం ఇరాన్‌ను వణికిస్తోంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఎదురవుతున్న తీవ్ర హెచ్చరికల నేపథ్యంలో, ఇరాన్ తన అత్యున్నత నేతలకు రక్షణ కల్పించే పనిలో పడింది. ఇందులో భాగంగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని టెహ్రాన్‌లోని అత్యంత సురక్షితమైన రహస్య బంకర్‌కు తరలించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. సీనియర్ మిలిటరీ అధికారుల హెచ్చరికల మేరకు ఖమేనీని ఈ బంకర్‌లోకి తరలించినట్లు సమాచారం. ఈ రహస్య బంకర్ టెహ్రాన్‌లోని పలు కీలక సొరంగ మిగతా.. 2లో



## మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

- నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురి మృతి
- రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన ప్రభుత్వం
- భవనం సెల్లార్ నుంచి ఐదు మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ టీమ్ -
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం -
- ఓనర్‌పై క్రిమినల్ చర్యలకు మంత్రి పొన్నం ఆదేశం

హైదరాబాద్,జనవరి 25 (అక్షరగళం):
నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో సహాయక చర్యలు కొలిక్కి వచ్చాయి. సుమారు 22 గంటలపాటు శ్రమించి భవనంలో చిక్కుకున్న ఐదు మృతదేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్‌తో పాటు బీబీ, ఇంతియాజ్, హబీబ్ మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.
సహాయక చర్యలను డీసీపీ శిల్పవల్లి పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అయిన వారు విగతజీవులా కనిపించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్ అమ్మమ్మ, నాన్నమ్మలు లబోదిబోమంటున్నారు. మొన్నటివరకు తమతోనే కలిసి సరదాగా గడిపారని ఇంతలోనే ఇలాజరిగిపోయిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. హబీబీ,ఇంతియాజ్, బీబీల కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.
శనివారం మధ్యాహ్నం నుంచి నిరంతరాయంగా సహాయక చర్యలు సాగాయి. ఇవాళ ఉదయం సెల్లార్‌లో గుంత తవ్వి రెస్క్యూ బృందంలోనికి వెళ్లారు. ఇందుకోసమే సెల్లార్‌కు జేసీబీ సాయంతో రంధ్రాలు చేశారు. లోపల పొగ అంతా మిగతా.. 2లో

## సైట్ విజిట్ విధానం పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలి

- ఎంత మందికి సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలి
- తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని అనేక మంది ఫిర్యాదు చేశారు -
- తెలంగాణ భవన్‌లోని ప్రెస్‌మీట్‌లో హరీశ్‌రావు

హైదరాబాద్,జనవరి 25 (అక్షరగళం):
40 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి సీఎం రేవంత్ రెడ్డిని బొగ్గుస్కామ్ నుంచి బయటపడేసేందుకు భట్టి విక్రమార్క యత్నించారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టిన



బీఆర్ఎస్‌పై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నచ్చినవారికి టెండర్లు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. సింగరేణి స్కామ్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని అన్నారు.
2025మే నెలలో సైట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చిందని తెలిపారు. ఆ తర్వాత అన్ని టెండర్లకు సైట్ సర్టిఫికెట్ నిబంధన పెట్టారని, ప్రతి టెండర్‌కు ప్లస్ టెన్ పద్ధతి ఫాలో అయ్యారని అన్నారు. స్కామ్‌లు జరగలేదని నమ్మించేందుకు భట్టి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సైట్ సర్టిఫికెట్ నిబంధన తొలి లబ్ధిదారు శోధా కన్‌స్ట్రక్షన్స్ యజమాని సృజన్‌రెడ్డి అని ఆయన స్వయానా సీఎం బంధువని చెప్పారు. నైనీ కోల్ బ్లాక్ ఒక్కటే కాదని, సైట్ విజిట్ విధానం పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. సైట్ విజిట్ సర్టిఫికేట్‌లపై మిగతా.. 2లో



## ఢిల్లీలో 77వ రిపబ్లిక్ డే పరేడ్‌కు సర్వం సిద్ధం

- ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న 10వేల మంది
- 2500 మంది కళా ప్రదర్శనలకు రంగం సిద్ధం
- తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో ఆర్మీ విన్యాసాలు

ఢిల్లీ, జనవరి 25 (అక్షరగళం):
రాజ్యాంగం ప్రకారం భారత రిపబ్లిక్ స్వయం పాలనను ఆరంభించిన శుభ తరుణాన్ని గుర్తు చేసే ప్రత్యేక ఘట్టమే గణతంత్ర దినోత్సవం. 1950 జనవరి 26 నుంచి మన దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారత్ అవతరించింది. రిపబ్లిక్ అంటే గణతంత్రం. ప్రజలు లేదా ప్రజాప్రతినిధుల ద్వారా ఎంపికయ్యే వ్యక్తే రిపబ్లిక్‌ను పరిపాలిస్తారు. రాజ్యాంగంలోని విశాల భావనలు మన దేశాన్ని గణతంత్ర దేశంగా మార్చాయి. అందుకే రిపబ్లిక్ డే అనేది భారత ప్రజాస్వామ్యానికి ఒక పండుగ రోజు లాంటిది.

**రాజ్యాంగ ఆదర్శాలను ప్రజల్లోకి తీసుకెళ్లే తరుణం**
"గణతంత్ర దినోత్సవాల సందర్భంగా దేశ వ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రోగ్రామ్స్ జరుగుతాయి. ఇవి భారత రాజ్యాంగ ఆదర్శాలను దేశ మిగతా.. 2లో

# వికసించిన పద్మాలు

(మొదటి పేజీ తరువాయి)

అన్‌సంగ్ హీరోలను ఎంపిక చేసింది. సినీ రంగానికి సంబంధించి ప్రముఖ నటులు మురళీమోహన్ (తెలుగు), రాజేంద్ర ప్రసాద్ (తెలుగు), ఆర్. మాధవన్(తమిళ్)కు పద్మశ్రీలను ప్రకటించింది. క్రీడారంగంలో రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్, హాకీ క్రీడాకారిణి సవిత పూనియాకు పద్మశ్రీలు అందిస్తామని తెలిపింది. ఇక తెలంగాణకు చెందిన డాక్టర్ కుమారస్వామి తంగరాజ్, రామారెడ్డి మామిడి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. కుమారస్వామి తంగరాజ్ ప్రముఖ (సీసీఎంబీ) శాస్త్రవేత్త. మానవ పరిణామ క్రమం, జన్యుసంబంధ వ్యాధులపై ఆయన పలు పరిశోధనలు చేసి, అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. మరోవైపు పశుసంవర్ధక, పాడి పరిశ్రమకు చేసిన కృషికిగానూ రామారెడ్డికి పద్మశ్రీ పురస్కారం వరించింది.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్‌ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

**పద్మవిభూషణ్**

ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్
అచ్యుతానందన్(కేరళ)కు మరణానంతరం పద్మవిభూషణ్
కె.టి.థామస్(కేరళ)కు పద్మవిభూషణ్
సాహితీవేత్త పి.నారాయణన్(కేరళ)కు పద్మవిభూషణ్
కళల విభాగంలో ఎన్.రాజాం(ఉత్తరప్రదేశ్)కు పద్మవిభూషణ్

**పద్మభూషణ్**

నోరీ దత్తాత్రేయుడు (వైద్యం)- అమెరికా
మమ్ముట్టి (కళలు)- కేరళ
అల్కా యాజ్ఞిక్ (కళలు)- మహారాష్ట్ర
కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)- తమిళనాడు
పీయూష్ పాండే (మరణాంతరం) (కళలు)- మహారాష్ట్ర
ఎస్‌కేఎం మెయిలానందన్ (సామాజిక సేవ)- తమిళనాడు
శతావధాని ఆర్ గణేశ్ (కళలు)- కర్ణాటక
శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- ఝార్ఖండ్
ఉదయ్ కొటక్ (వాణిజ్యం-పరిశ్రమలు)- మహారాష్ట్ర
వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- దిల్లీ
వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)- కేరళ
విజయ్ అమృత్‌రాజ్ (క్రీడలు)- అమెరికా
భగత్‌సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)- ఉత్తరాఖండ్

**పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..**

1. ఏ.ఇ. ముత్తునాయగం - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి - కళలు - ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. - సామాజిక సేవ - కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ - వైద్యం - మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య - కళలు - గుజరాత్
6. అశోక్ ఖాడే - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ - క్రీడలు - పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ - క్రీడలు - మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి - కళలు - బీహార్
12. భిక్యా లడక్యా ధిందా - కళలు - మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) - కళలు - బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ - సామాజిక సేవ - జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి - సామాజిక సేవ - ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ - సాహిత్యం, విద్య - ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ - కళలు - ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి - కళలు - తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా - కళలు - గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి - కళలు - రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) - కళలు - ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) - కళలు - తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - బీహార్
28. గూడూరు వెంకట్ రావు - వైద్యం - తెలంగాణ
29. హెచ్.వి. హండే - వైద్యం - తమిళనాడు
30. హాలీ వార్ - సామాజిక సేవ - మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) - కళలు - పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా - కళలు - అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ - క్రీడలు - పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ - సామాజిక సేవ - చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే - సామాజిక సేవ - మహారాష్ట్ర
36. జోగేష్ దేవరి - ఇతరాలు (వ్యవసాయం) - అస్సాం
37. జుజెర్ వాసి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ - కళలు - పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ - క్రీడలు - పుదుచ్చేరి
40. కె. రామసామి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ - సివిల్ సర్వీస్ - తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ - సాహిత్యం, విద్య - మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ - కళలు - కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ - కళలు - హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి - సామాజిక సేవ - కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
49. కుమార్ బోస్ - కళలు - పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ - కళలు - జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా - సాహిత్యం, విద్య - రష్యా
53. మాధవన్ రంగనాథన్ - కళలు - మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా - సాహిత్యం, విద్య - ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ - సాహిత్యం, విద్య - ఢిల్లీ
58. మంగళా కపూర్ - సాహిత్యం, విద్య - ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ - కళలు - గుజరాత్
60. మోహన్ నగర్ - సామాజిక సేవ - మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ - సాహిత్యం, విద్య - త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా - సామాజిక సేవ - గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ - కళలు - అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ - కళలు - తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ - వైద్యం - లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి - వైద్యం - తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి - కళలు - అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే - సాహిత్యం, విద్య - కర్ణాటక
70. ప్రతీక్ శర్మ - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ - క్రీడలు - ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - హిమాచల్ ప్రదేశ్
73. ప్రోసెన్‌జిత్ ఛటర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్యమూర్తి నటేశన్ - వైద్యం - తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) - కళలు - తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి - సివిల్ సర్వీస్ - ఢిల్లీ
77. రబిలాల్ తుడు - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) - ఇతరాలు (వ్యవసాయం) - ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ - కళలు - మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ - కళలు - తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) - ఇతరాలు (పశు సంవర్ధన) - తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ - ఇతరాలు (రేడియో ప్రసారాలు) - ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) - వైద్యం - ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ - సాహిత్యం, విద్య - గుజరాత్
86. రోహిత్ శర్మ - క్రీడలు - మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ - సామాజిక సేవ - కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ - కళలు - నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ - ఇతరాలు (ఆధ్యాత్మికత) - పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర - కళలు - ఒడిశా
91. సరోజ్ మండల్ - వైద్యం - పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
94. సవితా పునియా - క్రీడలు - హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ - సాహిత్యం, విద్య - జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి - సాహిత్యం, విద్య - కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ - ఇతరాలు (వ్యవసాయం) - మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కర్ణాటక
99. శ్యామ్ సుందర్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో - కళలు - ఒడిశా
101. శివశంకరి - సాహిత్యం, విద్య - తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి - వైద్యం - కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్‌జీ మహారాజ్ - సామాజిక సేవ - రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) - వాణిజ్యం, పరిశ్రమలు - కర్ణాటక
105. తగా రామ్ భీల్ - కళలు - రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య - కళలు - పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ - సామాజిక సేవ - అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం - కళలు - తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి-సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి - సాహిత్యం, విద్య - ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్‌విరిష్విలి (మరణానంతరం) - క్రీడలు - జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) - కళలు - మణిపూర్

# రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు.

మేడ్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మిషన్, డిజిటల్ చెల్లింపులు, వ్యాక్సిన్ల ఉత్పత్తి, స్టార్టప్‌లకు మద్దతు, యూపీఐ విప్లవం, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వంటి అంశాలనూ రిపబ్లిక్ డే పరేడ్‌లో హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా 2,500 మందికిపైగా కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలివ్వనున్నారు. మొత్తం 30 శకటాలు పరేడ్‌లో పాల్గొనగా, అందులో 17 శకటాలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవి. మిగతా 13 శకటాలు కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందినవి. ఈసారి భారత గణతంత్ర దినోత్సవానికి యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు.

# ఉగ్ర ముప్పు హెచ్చరికలు

(మొదటి పేజీ తరువాయి)

వీడియో అనలిటిక్స్, ముఖ గుర్తింపు వ్యవస్థలతో అనుసంధానించారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ చరిత్రలో తొలిసారిగా పోలీసులు స్మార్ట్ గ్లాసెస్ ధరించి విధుల్లో పాల్గొంటారు. రద్దీని పర్యవేక్షించడంతో పాటు అనుమానితులను గుర్తిస్తారు. గడ్డం, జుట్టు పెంచినా, ముఖంపై గాయాలు ఉన్నా.. పాత, కొత్త ఫోటోల ఆధారంగా వ్యక్తులను గుర్తించేలా ఈ వ్యవస్థ పనిచేస్తోంది. స్మార్ట్ గ్లాసెస్లో ఉండే కెమెరా మొబైల్ యాప్తో అనుసంధానించబడి ఉంటుంది. ఇందులో దాదాపు 65,000 మంది నేరస్తుల డేటాబేస్ ఉంటుంది. ఎవరైనా నేరస్తుడు కనిపిస్తే ఈ పరికరం వెంటనే పోలీసులను అప్రమత్తం చేస్తుంది.

**థర్మల్ స్కానింగ్:**

ఈ స్మార్ట్ గ్లాసెస్ ద్వారా వ్యక్తులు దాచుకున్న ఆయుధాలను, అనుమానాస్పద వస్తువులను కూడా గుర్తించవచ్చు. కేవలం ఢిల్లీ జిల్లాలోనే 10 వేల పోలీసులు, 3 వేల పైగా సీసీటీవీ కెమెరాలు, 30కి పైగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేశారు. మూడు అంచెల తనిఖీలు నిర్వహించనున్నారు.

కాగా, జనవరి 26న జరగనున్న వేడుకలకు ఉగ్రవాద ముప్పు పొంచి ఉందన్న ఇంటెలిజెన్స్ వర్గాల హెచ్చరికలతో ఢిల్లీ పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. ఈ క్రమంలో ఆరుగురు అల్ ఖైదా ఉగ్రవాదుల ఫోటోలతో కూడిన పోస్టర్లను పోలీసులు విడుదల చేసిన సంగతి తెలిసిందే. 'అల్ ఖైదా ఇన్ ఇండియన్ సబ్-కాంటినెంట్' (ఏక్యూఐఎస్)కు చెందిన మహమ్మద్ రేహాన్ అనే ఉగ్రవాది ఫోటోను తొలిసారిగా చేర్చడం గమనార్హం. రేహాన్ ప్రస్తుతం ఢిల్లీ పోలీసులకు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలకు మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. ఈ ఆరుగురు ఉగ్రవాదులు ఎక్కడైనా కనిపిస్తే, పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు అధికారులు సూచించారు.

# ట్రంప్ దెబ్బకు ఇరాన్ విలవిల...

(మొదటి పేజీ తరువాయి)

మార్గాలకు అనుసంధానించబడి ఉందని, శత్రువుల డ్రోన్ లేదా క్షిపణి దాడుల నుంచి ఇది రక్షణ కల్పిస్తుందని తెలుస్తోంది. వారసుడి రంగప్రవేశం! అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో ఖమేనీ తన అధికారిక బాధ్యతలను తన చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి అప్పగించినట్లు సమాచారం. ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గంతో సమన్వయం చేసుకోవడం, అత్యవసర నిర్ణయాలు తీసుకోవడంలో మసూద్ కీలక పాత్ర పోషించనున్నారని తెలుస్తోంది. అయితే ఈ మార్పులపై ఇరాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

ఇటీవల ఇరాన్ ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులపై జరిగిన దాడులు, వేలాది మంది ప్రాణనష్టంపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. నిరసనకారులకు హాని తలపెడితే చూస్తూ ఊరుకోబోమని ట్రంప్ హెచ్చరించారు. అమెరికాకు చెందిన భారీ యుద్ధ నౌకలు ఇరాన్ వైపు కదులుతున్నట్లు ట్రంప్ స్వయంగా ప్రకటించడంతో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. గతంలోనే సైనిక చర్యకు సిద్ధమై చివరి నిమిషంలో వెనక్కి తగ్గిన అమెరికా, ఈసారి ఏ క్షణమైనా మెరుపు దాడి చేయవచ్చనే భయాందోళనలు ఇరాన్ పాలకుల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# సైట్ విజిట్ విధానం పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పారదర్శకత, నిజాయితీ ఉంటే సైట్ విజిట్ పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలన్న హరీశ్ రావు, 2025 మే నుంచి ఎన్ని టెండర్లు పిలిచి ఎంత మందికి సైట్ సర్టిఫికెట్ ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని అనేక మంది ఫిర్యాదు చేశారని, తమకు కావాల్సిన వారికే సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇచ్చారని ఆరోపించారు.

కొంతమంది సైట్ విజిట్ చేసి సెల్ఫీలు తీసుకుని మరీ సింగరేణికి మెయిల్ చేశారని, తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని జీసీసీ, మహాలక్ష్మి వంటి కంపెనీలు ఫిర్యాదు చేసినట్లు హరీశ్ రావు అన్నారు. సైట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని మీకు మెయిల్స్ రాలేదా తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, ఫోటోలు, మెయిల్స్, వీడియోలు కూడా ఉన్నాయన్నారు. విచారణకు ఆదేశిస్తే తన వద్ద ఉన్న ఆధారాలు ఇస్తానని చెప్పారు. టెండర్ల నిబంధనలు మార్చేటప్పుడు కాంట్రాక్టర్లతో సమావేశం పెడతారని, టెండర్ల రింగ్ మాస్టరైన సీఎం బంధువు ఏ హోటల్‌లో మీటింగ్ పెట్టాడో కూడా తనకు తెలుసన్నారు.

**కాంగ్రెస్ పాలనలో స్కామ్‌లు:** శనివారం భట్టి తన ప్రెస్‌మీట్‌లో ఎన్నో అబద్ధాలు చెప్పారని హరీశ్ రావు తేల్చి చెప్పారు. సింగరేణిలో ఎన్నో స్కామ్‌లు జరిగాయని, నైనీ టెండర్ స్కామ్ అందులో ఒకటి మాత్రమేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సింగరేణి ఉత్పత్తి తగ్గిపోతోందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉత్పత్తి పెరుగుతూ వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉత్పత్తి తగ్గుతూ వస్తోందని సింగరేణి గణాంకాలే చెబుతున్నాయని, కాంగ్రెస్ పాలనలో స్కీమ్‌లు రాలేదు కానీ పదుల సంఖ్యలో స్కామ్‌లు జరుగుతున్నాయని విమర్శించారు.

సీఎం రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ తేలేదు గానీ స్కామ్ క్యాలెండర్ తెచ్చారని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి పాలన కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, స్కామ్‌ల నుంచి దృష్టి మరల్చేందుకే సిట్‌ల పేరిట హడావిడి చేస్తున్నారన్నారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని టెండర్ల పేరుతో దండుకుంటామంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఆంధ్రా నేతలతో కుమ్మక్కైన కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వనరుల దోపిడీకి సహకరిస్తున్నారని మండిపడ్డారు. పారదర్శకత అని చెప్పే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎంతమందికి సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇచ్చారో చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ టెండర్ ఎందుకు రద్దు చేయట్లేదని అన్నారు. పారదర్శకత, నిజాయితీ ఉంటే సైట్ విజిట్ పెట్టిన అన్ని టెండర్లు రద్దు చేయాలన్నారు.

# భారత ఉత్పత్తులు నాణ్యతకు ప్రతీకలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ వేగంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచం మన వైపు చూస్తోందని, ఇలాంటి సమయంలో నాణ్యతపై దృష్టి పెట్టడమే మన అతిపెద్ద బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై అలా జరిగిపోయిందనే అనే ఆలోచన రాకూడదని అన్నారు. మన మంత్రం ఒక్కటే నాణ్యత మాత్రమే అని అన్నారు. పరిశ్రమలు 'జీరో డిఫెక్ట్' ఉత్పత్తులను తయారు చేయాలని చెప్పారు. వస్త్రాలు, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్ ఇలా ఏదైనా ఒక భారతీయ ఉత్పత్తి అంటేనే అత్యుత్తమ నాణ్యత అనేలా ఉండాలి సూచించారు. ఎర్రకోట నుంచి మొదటిసారి ప్రకటించిన వికసిత్ భారత్ దిశగా వేగంగా ముందుకు సాగాలంటే, నిరంతర నాణ్యతే మార్గం అని మళ్లీ గుర్తు చేశారు.

**మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా భారత్**

స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించిన విధానాన్ని ప్రధాని మోదీ గుర్తు చేశారు. '2016లో మేం ఒక ప్రతిష్ఠాత్మక ప్రయాణాన్ని ప్రారంభించాం. ఆ సమయంలో చాలామందికి అది ఏమిటో అర్థం కాలేదు. ఆ సమయంలో దేశంలో 500 కన్నా తక్కువ స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. నేడు దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా గుర్తింపు పొందిన స్టార్టప్‌లు ఉన్నాయి.

భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా ఎదిగింది. ఈ ప్రయాణానికి నిజమైన హీరోలు భారత యువ ఆవిష్కర్తలే. ఈ స్టార్టప్‌లు వినూత్న ఆలోచనలతో పనిచేస్తున్నాయి. 10 ఏళ్ల క్రితం ఊహించలేని రంగాల్లోనూ భారత స్టార్టప్‌లు ముందంజలో ఉన్నాయి. భారతీయ స్టార్టప్‌లు ఏఐ, అంతరిక్షం, అణుశక్తి, సెమీకండక్టర్లు, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ వంటి విభిన్న రంగాలలో పనిచేస్తున్నాయి. ఏ రంగం చెప్పినా అక్కడ ఒక భారతీయ స్టార్టప్ పనిచేస్తూనే ఉంటుంది' అని ప్రధాని మోదీ చెప్పారు. జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు.

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ గురించి మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రస్తావించారు. వచ్చే నెలలో ఈ సమ్మిట్ జరగనుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు, ముఖ్యంగా సాంకేతిక రంగానికి చెందినవారు వస్తారని చెప్పారు. ఈ శిఖరాగ్ర సమావేశం ఏఐ ప్రపంచంలో భారత్ సాధించిన పురోగతి, విజయాలను కూడా హైలైట్ చేస్తుందని అన్నారు.

**ప్రపంచానికి ఆదర్శంగా మన కుటుంబ వ్యవస్థ**

మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని ప్రధాని మోదీ తెలిపారు. మన కుటుంబ వ్యవస్థలను విదేశీయులు గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్‌ను ఆదర్శంగా తీసుకొని యూఏఈ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ఆ దేశాధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ పేర్కొన్నట్లు ప్రధాని వెల్లడించారు. 2026 సంవత్సరాన్ని యూఏఈ 'కుటుంబ సంవత్సరం'గా నిర్వహిస్తున్నట్లు తనకు చెప్పారని తెలిపారు.

**అనంతపురం గురించి ప్రస్తావన**

ఆంధ్రప్రదేశ్‌లోని కరవు ప్రాంతమైన అనంతపురం గురించి ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతపురం జిల్లాలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కోవడానికి అక్కడి ప్రజలు చేపడుతున్న చర్యలను ప్రధాని ప్రశంసించారు. అక్కడ వర్షపాతం సరిగా లేకపోవడం వల్ల స్థానికులు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటారని గుర్తుచేశారు. ఆ సమస్యను పరిష్కరించ డానికి అక్కడి ప్రజలు స్వయంగా జలాశయాలను పునరుద్ధరించ డానికి ముందుకొచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మద్దతుతో ఇప్పటి వరకు 10కి పైగా జలాశయాలను పునరుద్ధరిం చారని 7 వేలకు పైగా చెట్లు నాటారని కొనియాడారు.

# మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

బయటకు వెళ్లిన తరువాత సహాయక బృందాలు సెల్లార్‌లో గాలిం చాయి. భవనం లోపల చిక్కుకున్నవారిని రక్షించేందుకు సుమారు 200 మంది సిబ్బంది శ్రమించారు. వీరిలో ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్, హైడ్రా, ఫైర్, పోలీస్, జీహెచ్ఎంసీ విభాగాల సిబ్బంది ఉన్నారు.

**మృతులకుటుంబాలకు రూ.5లక్షల పరిహారం:** అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఘటనలో ఐదుగురు మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫర్నీచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

**బాధితుల బంధువులు ఆందోళన :** అంతకుముందు భవనంలో చిక్కుకుపోయిన తమ వారి ఆచూకీ చెప్పాలంటూ ఐదుగురు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. ఓ దశలో వారు గోడ పగులగొట్టి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు, అధికారులు వారిని అతికష్టంగా నిలువరించి నచ్చచెప్పారు. సెల్లార్‌లో దట్టంగా పొగ వ్యాపించడంతో సహాయచర్యలకు ఆటంకం కలుగుతోందని వివరించారు. మరోవైపు నిన్నటి నుంచి మంటలతో భవనం దృఢత్వంపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనం దృఢత్వాన్ని పరిశీలించేందుకు ఘటనాస్థలికి జేఎన్టీయూ ఇంజినీరింగ్ బృందం రానుంది. వారు భవనాన్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వనున్నారు.

**ప్రమాద తీవ్రత పెరగడానికి కారణం అదేనా:** ఫర్నీచర్ షాప్ యాజమానికి భవనంలోని రెండు సెల్లార్లలో భారీగా ఫర్నిచర్‌ను నిల్వ ఉంచడం వలన ప్రమాదం తీవ్రత పెరిగిపోయిందని పోలీసులు, ఫైర్ సెఫ్టీ అధికారులు భావిస్తున్నారు. పార్కింగ్ కోసం ఉపయోగించాల్సిన సెల్లార్లలో ఫర్నిచర్ ఎందుకు నిల్వచేయాల్సి వచ్చింది ఇందుకు అనుమతి ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. భవనం సెల్లార్‌లో మంటలు ఎలా వ్యాపించాయి కారణాలేంటి అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అగ్నిమాపక దళం డీజీ విక్రమ్‌మాన్‌సింగ్ తెలిపారు.

**నాంపల్లి ప్రమాదంపై మంత్రి పొన్నంగ్భ్రాంతి :**

నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ షాప్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పొన్నం ప్రకటించారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి నిబంధనలు పాటిం చకుండా ఘటనకు కారణమైన షాపు యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జీహెచ్ఎంసీ,పోలీస్, రెవెన్యూ, హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఢిల్లీలో 77వ రిపబ్లిక్ డే పరేడ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లోకి తీసుకెళ్తాయి. రాజ్యాంగంలోని విలువలు, సూత్రాలను అందరికీ గుర్తుచేస్తాయి. జనవరి 26న దిల్లీలోని కర్తవ్య పథ్ వేదికగా 150 వసంతాల వందేమాతరం థీమ్‌తో 77వ రిపబ్లిక్ డే పరేడ్ జరుగుతుంది. ఈ వేడుకలు జనవరి 29న ముగుస్తాయి. చివరి రోజున కర్తవ్య పథ్ మార్గంలోని విజయ్ చౌక్ వద్ద బీటింగ్ ది రిట్రీట్ ఉత్సవం జరుగుతుంది. ఇదొక ప్రాచీన సైనిక సంప్రదాయం. దీనికి శతాబ్దాల చరిత్ర ఉంది. యుద్ధం ఆగిపోయాక క్యాంపునకు తిరిగొచ్చిన సైనికులు సూర్యాస్తమయం వేళ బీటింగ్ ది రిట్రీట్ చేసేవాళ్లని చరిత్ర చెబుతోంది" అని ప్రముఖ వార్తా సంస్థ పీఐబీ తెలిపింది.

**తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్**

"ఈసారి భారత గణతంత్ర దినోత్సవానికి యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈసారి పరేడ్‌లో తొలిసారిగా భారత ఆర్మీ బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో సత్తా చాటనుంది. ఇందులో భాగంగా నిఘా యూనిట్లు, భారీ సాయుధ వాహనాలు, క్షిపణి వ్యవస్థలను దశలవారీగా ప్రదర్శిస్తారు. భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, రోబోటిక్ కుక్కలు, డ్రోన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. మెకనైజ్డ్ దళాలు, వైమానిక మద్దతు, నిఘా డ్రోన్ల మధ్య సమన్వయాన్ని పరేడ్‌లో చూపించనున్నారు. ఈ ప్రదర్శన ఆత్మనిర్భర్ భారత్‌ను ప్రతిబింబిస్తూ, సాంకేతికంగా అభివృద్ధి చెందిన భారత సైన్య శక్తిని చూపుతుంది" అని పీఐబీ పేర్కొంది.

**పరేడ్‌లోని కీలక ఈవెంట్లు**

మొత్తం 30 శకటాలను రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శిస్తారు. ఇవన్నీ వందేమాతరం, ఆత్మనిర్భర్ భారత్ థీమ్‌లను ప్రతిబింబిస్తాయి.

పరేడ్‌లో పాల్గొనే శకటాలు ప్రాంతీయ సంస్కృతి, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇతివృత్తాలను హైలైట్ చేస్తాయి.

వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో 2500 మంది కళాకారులు ప్రదర్శనలిస్తారు. దాదాపు 10వేల మందిని పరేడ్‌కు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. వీరిలో రైతులు, కళాకారులు, సైంటిస్టులు, ఆవిష్కర్తలు, మహిళా వ్యాపారవేత్తలు, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, ఫ్రంట్ లైన్ వర్కర్లు ఉంటారు.

పరేడ్ సందర్భంగా దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులను గౌరవిస్తారు. ధైర్యసాహసాలు చూపిన సైనిక సిబ్బంది, పౌరులకు అవార్డులను ప్రదానం చేస్తారు.

భారత ఆర్మీ మోటార్ సైకిల్ ప్రదర్శన, వాయుసేన ఫ్లై పాస్ట్ తర్వాత జనవరి 26న పరేడ్ ముగుస్తుంది.

**జాతీయ స్థాయి పోటీలు**

ఈసారి గణతంత్ర దినోత్సవం సందర్భంగా మై గవ్(జీఓవీ), మై భారత్ అనే ప్రభుత్వ పోర్టల్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం పలు జాతీయ స్థాయి పోటీలను నిర్వహించింది. వందేమాతరం, ఆత్మ నిర్భర్ భారత్ థీమ్‌లపై వ్యాస రచన పోటీలు, పెయింటింగ్ పోటీలు, పాట పోటీలు, క్విజ్ కాంపిటీషన్లు నిర్వహించారని పీఐబీ వెల్లడించింది.

**పూర్ణ స్వరాజ్ నుంచి గణతంత్ర భారత్ దాకా**

1929లో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్ (సంపూర్ణ స్వాతంత్ర్యం)పై తీర్మానాన్ని ఆమోదించారు. 1930 నుంచి ఏటా జనవరి 26న పూర్ణ స్వరాజ్ దినంగా జరపాలని తీర్మానంలో ప్రస్తావించారు. నాటి నుంచి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించాలనే భావన, బ్రిటీషర్ల నుంచి విముక్తి పొందాలనే ఆలోచన బలంగా ప్రజల్లోకి వెళ్లింది.

భారత రాజ్యాంగ సభ తొలిసారిగా 1946 డిసెంబర్ 9న పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశమైంది. అది భారతదేశ రాజ్యాంగ రచనా ప్రక్రియకు అధికారికంగా శ్రీకారం చుట్టింది.

భారతదేశం కోసం రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల, పదకొండు నెలల, పదిహేడు రోజుల సమయం పట్టింది. ఈ క్రమంలో భారత రాజ్యాంగ సభ 11 సుదీర్ఘ సమావేశాలను 165 రోజుల పాటు నిర్వహించింది. భారత రాజ్యాంగ ముసాయిదాపై 114 రోజుల పాటు రాజ్యాంగ సభలో కూలంకష చర్చ జరిగింది.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# తెలంగాణ రౌండప్

## ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, జనవరి 25 (అక్షర గళం):** కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామానికి చెందిన అర్కోటం నారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమమంలో సింగల్ విండో చైర్మన్, మహబూబ్ నగర్ డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, గ్రామ సర్పంచ్ లక్మిదేవి నర్సింహా గౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సింహా రెడ్డి,



మాజీ ఎంపీటీసీ బండి మంజుల చంద్రమౌళి, గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ గౌడ్, గంప శ్రీను, జోగు విరయ్య, సత్యనారాయణ గౌడ్, కొట్య నాయక్, అరకోటం క్రిష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

**- మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్**

**ఆమనగల్లు, జనవరి 25 (అక్షర గళం):** ప్రజాస్వామ్య వ్యవస్థలో శక్తివంతమైన ఆయుధం ఓటు అని మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ 16వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మహిళా సంఘాల ఆర్పిలతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కమిషనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఓటు ద్వారా ప్రజలు పని చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. యువత ఓటు విలువను తెలుసుకోవడమే కాకుండా గ్రామాల్లోని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ ఇంచార్జీ రమేష్, జూనియర్ అసిస్టెంట్ లు రాధిక, అఫ్రోజ్ మరియు సిబ్బంది రామక్రిష్ణ, సాయిరాం, సుభాష్, మనీషా ఆర్పిలు విజయలక్ష్మి, స్వాతి, పుష్పలత తదితరులు ఉన్నారు.







## ఎన్నికల్లో విజయానికి సైనికుల్లా పనిచేద్దాం..

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**- యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి**

**ఆమనగల్లు, జనవరి 25 (అక్షర గళం):** రానున్న కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేద్దామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు దళపతి గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుడిలా కృషి చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసుందుకు కార్యకర్తలు సమష్టిగా పని చేయాలన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ రవికాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సంతోష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, జిల్లా జాయింట్ సెక్రటరీ క్యామా రాజేష్, ఆయా మండలాల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, బోసు రవి, ఇమ్రాన్ బాబా, షాబుద్దీన్, కృష్ణ యాదవ్, రాఘవేందర్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, నాయకులు అబ్దుల్ అలీమ్, సురేష్ నాయక్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, నాజర్, దేవరశెట్టి మహేష్, కుమార్ గౌడ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం...

**కల్వకుర్తి,జనవరి 25(అక్షరగళం):** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన మృతురాలి కుటుంబాలు మందుల ఈదమ్మ భర్త జహంగీర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆదివారం మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐల్ల శేఖర్ గౌడ్ వీరపాకుల నాగరాజు మల్లేష్ పరశురాములు తిరుపతి రాజు ఆంజనేయులు నారాయణ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి, జనవరి 25(అక్షరగళం):** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని మాడుగుల మండలంలో ఆదివారం జరిగిన శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో రథసప్తమి పర్వదిన సందర్భంగా



స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు



సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాలయానికి వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సత్కరించి ఆలయ అభివృద్ధికి సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత దేవయ్య గౌడ్ వార్డు మెంబర్లు మద్దెల గణేష్ ధార అనూష విష్ణు మొగిల్ల కృష్ణ ఎరుకలి కాటన్ గౌడ్ ఎమ్మె శివలీల శేఖర్ నూనె పర్వతాలు ఐక్యత ఫౌండేషన్ మాడుగుల ఇన్చార్జి జైపాల్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు చిక్కుడు జంగయ్య





ధార రాములు చిక్కుడు కృష్ణయ్య మద్దెల యాదయ్య ఏనుక లక్ష్మణ్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తలకొండపల్లిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి.**

**కల్వకుర్తి, జనవరి 25(అక్షరగళం):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆదివారం మీడియాకు తెలిపారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ మండలం లోని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సింగిల్ విండో చైర్మన్లు సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దోకూరి ప్రభాకర్ రెడ్డి కోరారు.



## క్రీడా పోటీలతో మానసికోల్లాసం

**- మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్**

**- ఆనంద్ జన్మదినం సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్**

**ఆమనగల్లు, జనవరి 25 (అక్షర గళం):** యువతకు క్రీడలతో మానసికోల్లాసం కలగుతుందని మాజీ జడ్పీటీసీ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ జన్మదినం సందర్భంగా ఆదివారం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణతో కలిసి వాలీ బాల్ టోర్నమెంట్‌ను దశరథ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయని, శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

యువత క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఓటమిని తొలి మెట్టుగా తీసుకుని ముందుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో



మంగళపల్లి నర్సింహా, మహేష్, వెంకటేష్, సంతోష్, రాఘవేందర్, నరేష్, వినయ్, జగన్, శ్రీకాంత్, రాజా, దేవేందర్, రాజేందర్, సోను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరు..!

**మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.**

**కల్వకుర్తి, జనవరి 25(అక్షరగళం):** 77వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10:00గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ శనివారం మీడియాకు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఆవిష్కరిస్తారని కార్యక్రమానికి మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న నాలుగు టిప్పర్లు పట్టివేత

**- కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి**

**కల్వకుర్తి, జనవరి 25(అక్షరగళం):** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రఘుపతి పేట గ్రామ శివారులో దాసర్లపల్లి గ్రామం ఉప్పునుంతల మండలం నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు కల్వకుర్తి ఎస్ ఐ మాధవరెడ్డి ఆదివారం మీడియాకు తెలిపారు.

నాగర్ కర్నూల్‌కు నాలుగు టిప్పర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**- మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్‌కు ఆహ్వానం**

**ఆమనగల్లు, జనవరి 25 (అక్షర గళం):** కడ్తాల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 29 నుండి 3 వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఆలయ అభివృద్ధి చైర్మన్ పాలాది ఆంజనేయులు స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డితో ఆదివారం కలిసి పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు. వారం రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఉత్సవాలను జయప్రదము చేయాలని కోరారు. కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ వార్డు సభ్యులు



మూడ అశోక్, నాయకులు పర్వత కుమార్ యాదవ్, క్యామ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## తల్లిదండ్రులూ...తస్మాత్ జాగ్రత్త!

భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరితేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానంతో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోటళ్లల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా..బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వృత్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు. భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవవనరులను అభివృద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు.



అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకిస్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. చురుకుగా, రాటులేదలే కపోతున్నారు. పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరి తనాలతో నిండిపోతోంది. తరగతి గది, బడి వాతావరణమంతా యాంత్రికంగా మారింది. పుస్తకాలూ చదవకుండా, గ్రంథపఠనం లేకుండా, పరిసరాల పై అవగాహన లకుండా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా చదివేసి పట్టాలు పుచ్చుకుంటున్నారు. మన తినే అన్నం ఏ ధాన్యం ద్వారా వస్తుందో కూడా తెలియడం లేదు. పాలు ఎలా వస్తాయో తెలియడం లేదు. సెల్‌ఫోన్ పిచ్చిలో పడి మనిషికి మనిషికీ మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారు. నిజానికీ దేశంలోని పిల్లలందరికీ విజ్ఞానం దక్కాలి. వాళ్ల సామర్థ్యాలన్నీ వెలికి రావాలి. వారి మేధస్సుకు పదును పెట్టాలి. ఇవన్నీ కూడా పాఠశాలలో బోధనా తీరుతో..అదికూడా మన ప్రాచీన పద్దతుల ద్వారానే సాధ్యం అవుతుంది. దీనికి ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత. పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలకు విద్యావ్యవస్థ బలయిపోతోంది. చిన్ననాటి నుంచే కులాల కుంపట్లను రాజేస్తున్నాం. ఇక కులరహిత సమాజం ఎక్కడ పోతుందన్న ఆలోచన చేయడం లేదు. మనం మన పిల్లలకు కావలసిందంతా ఇస్తున్నామనుకుంటున్నాం. విస్తృత ప్రపంచాన్ని వారి ముందు తెరిచి పెడుతున్నామనుకుంటున్నాం.కానీ అది ఎలాంటి విపరిణామాలకు దారితీస్తున్నదో గ్రహిచడం లేదు. నగరాల్లో ఉన్న సెంట్రల్ సిలబస్, కేంబ్రిడ్జ్ వంటి స్కూళ్లతో పోల్చుకుంటే ఇప్పటికీ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కొంత జనరలం నాలెడ్జ్ అబ్బుతోంది. సెల్‌ఫోన్ కారణంగా మన పిల్లలు మానసిక రుగ్మతకు లోనవుతున్నారు. దీనికితోడు పిజ్జాలు, బర్గర్లు, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటి చెత్త తిండి వల్ల ఊబకాయం పెరిగి అనేక రకాల రోగాలు చేరుతున్నాయి. టీనేజర్లలో ఆత్మహత్యా ప్రయత్నాలు పెరిగాయి. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ముగ్గురు బిడ్డల్లో ఒకరికి కంటి సమస్య తలెత్తు తోంది. ఒకరకంగా ఇదంతా మనం తెచ్చిపెట్టుకున్న సమస్య. ఎక్కువ కాలం ఫోన్లపై గడపడం, బ్లూ లైట్లు, నిద్ర లేమి, ఆటల కొరత ఇవన్నీ మనం కోరి తెచ్చుకొన్న ఉపద్రవాలు. కంటి జబ్బులతో ఇది ఆగడం లేదు. ఈ ఫోన్ల పుణ్యమా అని మన పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారు. హింసాత్మకంగా మారుతున్నారు. పోర్న్ వీడియోలకు బానిసలవుతున్నారు. వారి ప్రవర్తనలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే మన చంటిపిల్లలు కూడా ఫోన్లకు అతుక్కుపోతున్నారు. కిటికీ లోంచి బయటికి చూడ్డం లేదు. అక్కడ వారికే కొత్త లోకమూ కనపడ్డం లేదు. విచిత్రంగా పసిబిడ్డలకు కూడా ప్రపంచం మూసుకుపోతోంది. ఇంతకంటే విషాదం మరోటి ఉండదు. కోవిడ్ రోజుల్లో మనం చెప్పిన ఆన్‌లైన్ పాఠాలు కూడా వారిని మరింతగా ఫోన్లకు బానిసల్ని చేశాయి. మనకు తెలియకుండానే మన పిల్లలు మానసికంగా బలహీనులై పోయారు. టెక్నాలజీ ఏదో గొప్పదనీ, దీన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకందించాలనీ మనమనుకుంటే అది పిల్లల్ని బడికి, కుటుంబానికి, చివరకు స్వతంత్ర ఆలోచనలకు కూడా దూరం చేసింది. ఇప్పుడు కోవిడ్ లేదు. అయినా సెల్ ఫోన్ల జాడ్యం మాత్రం కొనసాగుతోంది. దీనికి దూరం చేయడం కోసం పిల్లల్లో మానసిక పరివర్తనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. సమతు ఆహారం ఇవ్వాలి. వ్యాయామం, నడకను ప్రోత్సహించాలి. ఇలా మనమంతా మన ప్రాచీన అలవాట్లను ముందుకు తెచ్చుకుంటే తప్ప మనుగడ సాగించడం కష్టం. తల్లిదండ్రులు ఈ బిజీ లైఫ్‌లో పిల్లల మనుగడ గురించి ఆలోచించడం లేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాఠశాలల్లో వ్యాపారధోరణి పెరిగింది. అందుకే మనమే మారాలి. పిల్లల కోసం సమయం కేటాయించాలి. ఇంటినుంచే మార్పు రావాలి.

## డోనాల్డ్ ట్రప్ నిర్ణయాలతో మార్కెట్లలో అనిశ్చితి

### బంగారం ధరలకు అదే కారణమంటున్న నిపుణులు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. దీంతో, వీటికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతూ ధరలు చుక్కలనంటుతున్నాయి. అన్ని దేశాల్లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. భారత్‌లో



గురువారం తగ్గినట్టే తగ్గిన ధరలు శుక్రవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం రూ.2800 మేర, కిలో వెండి రూ.20 వేల మేర పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,720గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,46,410 వద్ద కొనసాగు తోంది. విజయవాడ, వైజాగ్‌లల్లో కూడా ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ముంబైలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం అత్యల్పంగా రూ.1,54,320 వద్ద ట్రేడవుతోంది. నగరంలో వెండి ధరలు కూడా శుక్రవారం అమాంతం పెరిగాయి. ప్రస్తుతం కిలో వెండి రూ.3.60 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ధరలు తారస్థాయికి చేరుకున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం స్పాట్ ధర 4,989 డాలర్లు చేరింది. ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద తచ్చాడుతోంది. అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్‌పై ట్రంప్ మరోమారు విమర్శలు గుప్పించడంతో మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో, ప్రభుత్వ బాండ్స్, కరెన్సీలను కాదనుకుంటున్న ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. ఫలితంగా ధరలు ఊహించని రీతిలో పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇక పారిశ్రామికంగా ఉపయోగించే వెండి ధరల్లో పెరుగుదల బంగారాన్ని మించిపోతోంది. గత 12 నెలల్లో సిల్వర్ ధరలు 200 శాతం మేర పెరగ్గా బంగారం ధరలు 80 శాతం మేర పెరిగాయి.

# అభివృద్ధి పేరుతో వినాశనం..

## అణు పరీక్షలకు 40 లక్షల మంది బలి..సంచలన నివేదిక

అణు పరీక్షల పేరుతో దశాబ్దాలుగా సాగుతున్న విధ్వంసం మానవాళికి తీరని శాపంగా మారింది. 1945 నుంచి 2017 మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన అణు విస్ఫోటనాల వల్ల ఏకంగా 40 లక్షల మంది అకాల మరణం చెందారని ఒక సంచలన నివేదిక వెల్లడించింది. ఇది కేవలం మరణాలకు సంబంధించిన అంకె మాత్రమే కాదు, రాబోయే తరాల డీఎన్ఏపై పడుతున్న మాయని మచ్చ అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అణ్వాయుధాల తయారీలో భాగంగా నిర్వహించే పరీక్షలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని నార్వేజియన్ పీపుల్స్ ఎయిడ్ అనే స్వచ్ఛంద సంస్థ వెల్లడించింది. 1945 నుంచి 2017 వరకు ప్రపంచవ్యాప్తంగా సుమారు 2,400 అణు పరికరాలను పేల్చారు. రష్యా, అమెరికా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి అగ్రరాజ్యాలతో పాటు భారత్, పాకిస్తాన్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ పరీక్షల వల్ల విడుదలైన రేడియోధార్మికత గాలిలో, నీటిలో కలిసిపోయి కోట్లాది మందికి క్యాన్సర్, గుండె జబ్బులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులను పంచిపెట్టింది.

ఫ్రెంచ్ పాలినేసియాలో జరిగిన ఒక అణు పరీక్ష వల్ల ప్రభావితమైన హీనమోయురా క్రాస్ అనే మహిళా పార్లమెంటేరియన్ కథ వింటే హృదయం ద్రవిస్తుంది. ఆమెకు కేవలం 7 ఏళ్ల వయసున్నప్పుడు ఫ్రాన్స్ తన ఇంటికి సమీపంలో అణు బాంబును పేల్చింది. ఆ బాంబు వేడికి గాలి విషతుల్యమైంది. ఫలితంగా ఆమె కుటుంబంలోని ముగ్గురికి థైరాయిడ్ క్యాన్సర్ రాగా, 24 ఏళ్లకే ఆమె లుకేమియా బారిన పడింది. "మమ్మల్ని వారు విషం ఇచ్చి చంపారు" అంటూ ఆమె వ్యక్తం చేసిన ఆవేదన అణు పరీక్షల వల్ల బాధితులుగా మారిన లక్షలాది మంది గొంతుకగా నిలిచింది. 1945లో హిరోషిమాపై వేసిన బాంబు కంటే 200 రెట్లు శక్తివంతమైన బాంబులను పరీక్షల పేరుతో అగ్రరాజ్యాలు పేల్చడం గమనార్హం.



ఈ రేడియోధార్మిక ప్రభావం కేవలం ఆ ప్రాంతాలకే పరిమితం కాలేదు. ప్రస్తుతం భూమిపై ఉన్న ప్రతి ఒక్కరి ఎముకల్లోనూ అణు పరీక్షల వల్ల విడుదలైన రేడియోధార్మిక ఐసోటోపులు ఉన్నాయని మానవ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది మన డీఎన్ఏను దెబ్బతీసి, పుట్టుకతోనే వచ్చే లోపాలకు కారణమవుతోంది. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలపై దీని ప్రభావం అత్యధికంగా ఉంది. మగవారి కంటే ఆడవారికి రేడియేషన్ వల్ల క్యాన్సర్ వచ్చే ముప్పు 52 శాతం ఎక్కువగా ఉంటుందని ఈ నివేదిక స్పష్టం చేసింది.

దురదృష్టవశాత్తూ.. ఈ పరీక్షలు నిర్వహించిన ఏ దేశం కూడా ఇప్పటివరకు బాధితులకు బహిరంగంగా క్షమాపణ చెప్పలేదు. అంతేకాకుండా, అణు వ్యర్థాలను ఎక్కడ పూడ్చిపెట్టారు, ఆ ప్రాంతాల్లో రేడియేషన్ స్థాయి ఎంత ఉందనే వివరాలను ఇప్పటికీ రహస్యంగానే ఉంచుతున్నాయి. బాధితులకు ఇచ్చే నష్టపరిహారం కూడా కేవలం కంటితుడుపు చర్యగానే మిగిలిపోయింది. అణు పరీక్షల కాలం ముగిసిపోయిందని మనం అనుకుంటున్నాం కానీ, ఆ పేలుళ్లు సృష్టించిన విషపు గాలులు నేటికీ మానవాళిని వెంటాడుతూనే ఉన్నాయి.

# పెద్దన్న పెత్తనానికి చెల్లుచీటి

పెట్టుబడిదారీ దేశాల్లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం, ఆ దేశాలమధ్య వైరుధ్యాలను సృష్టించింది. అమెరికా సామ్రాజ్య వాద దురాక్రమణ యుద్ధాలకు మద్దతు ఇస్తూ వచ్చిన నాటో కూటమి దేశాలు నేడు బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నాయి. వెనెజువెలా పై అమెరికా దాడిని, గ్రీన్‌లాండ్ ను ఆక్రమిస్తామని ట్రంప్ చేసిన ప్రకటనను ఇయు దేశాలు వ్యతిరేకించాయి. అమెరికా విధానాలు నాటో విచ్ఛిన్నానికి దారి తీస్తుందని పేర్కొన్నాయి. స్టాలిన్ నాయకత్వాన ఉన్న సోవియట్ యూనియన్ అన్ని రంగాల్లో దూసుకుపోవడమే కాకుండా, సైనిక శక్తిలో అమెరికాను ఢీ కొనగలిగిన సామర్థ్యం కలిగి ఉండటం, అల్బేనియా, రుమేనియా, ఉత్తరకొరియా తదితర దేశాలు కమ్యూనిస్టు, సోషలిస్టు దేశాలుగా ఉండటం, చైనాలో మావో నాయకత్వాన విప్లవం చివరి విజయానికి చేరుకోవడం, అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడి బలమైనశక్తిగా మారడంతో భయపడిన అమెరికా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్ తదితర 12 దేశాలతో, సోవియట్ యూనియన్‌కి వ్యతిరేకంగా 1949లో 'నాటో' (నార్త్ అట్లాంటిక్ ట్రీ టీన్) కూటమిగా ఏర్పడ్డాయి. కూటమిలోని దేశాల ప్రధాన ఉద్దేశం వెనకబడిన దేశాల సహజ వనరుల దోపిడీలో భాగం కోసమే.

నాటో సభ్యదేశాల్లోని ఏ దేశంపైనైనా మరో దేశం దాడి చేస్తే, తమపై దాడిగానే భావించి మిగిలిన సభ్యదేశాలు, ఆ దేశానికి అండగా ఉండాలన్నది నాటో ఏర్పాటు ఉద్దేశం. అంతేకాకుండా ఒక నాటో దేశం వేరొక దేశంపై దాడి చేసినా అందుకు మద్దతుగా ఉండాలి. ఇతర దేశాలపై దాడులు చేస్తున్నది అమెరికా, తదితర పెట్టుబడిదారీ దేశాలే అన్నది గమనించాలి. తన దురాక్రమణ దాడులకు మద్దతుగా నాటో దేశాలు ఉండాలన్నదే అమెరికా ఉద్దేశం. పెట్టుబడిదారీ విధానాల పునరుద్ధరణ ఫలితంగా ఏర్పడిన ఆర్థిక, రాజకీయ సంక్షోభం ఫలితంగా 1991లో సోవియట్ యూనియన్ పతనమై అనేక దేశాలుగా ఏర్పడ్డాయి. సోవియట్ పరిణామాల తర్వాత తూర్పు ఐరోపాలోని అనేక దేశాలు నాటోలో చేరాయి. వాటిల్లో సోషలిజానికి తిలోదకాలు ఇచ్చి పెట్టుబడిదారీ విధానాన్ని చేపట్టిన అల్బేనియా, బల్గేరియా, రుమేనియా, చెక్‌రిపబ్లిక్‌తోపాటు హంగరీ, పోలెండ్ తదితర దేశాలు నాటో పంచన చేరాయి. తటస్థంగా ఉన్న ఫిన్లాండ్ 2023లో, స్వీడన్ 2024లో నాటోలో చేరటం జరిగింది. ఉక్రెయిన్ నాటోలో చేరటానికి దరఖాస్తు చేసింది.

అమెరికా ప్రపంచ ఆధిపత్య విధానాల్లో భాగంగా అనేక దేశాల్లోని సహజ వనరులను తరలించుకుపోవడానికి అడ్డంకిగా ఉన్న దేశాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు చేసింది. 2001లో అఫ్ఘానిస్థాన్‌పై దాడి చేసింది. 1999లో యుగోస్లేవియా (యుగోస్లేవియా- కొసావో యుద్ధం)పై వైమానిక దాడులు చేసింది. చమురు నిల్వలు తరలించుకు పోవడానికి ఇరాక్‌పై దాడిచేసి సద్దాం హుస్సేన్‌ని ఉరితీసింది. జెలెనె స్కీని రెచ్చగొట్టి ఉక్రెయిన్ రష్యాతో యుద్ధానికి తలపడేలా చేసి ఆయుధాలు సప్లయ్ చేస్తూ యుద్ధం ఆరకుండా చేస్తున్నది. ఈ దాడులన్నీ అమెరికా ఆధిపత్య దోపిడీ విధానాల్లో భాగమే. అమెరికా దాడులకు నాటో మద్దతు ఇస్తూ వచ్చింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని సృష్టించిన అమెరికా, రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయరాదని నాటో దేశాలపై కూడా ఆంక్షలు పెట్టటం వల్ల అమెరికా ఎడల నాటో దేశాల్లో ప్రయోజనాలను మాత్రమే కాపాడాలని, అందుకు విరుద్ధంగా ఏ దేశం ఉన్నా సహించని ట్రంప్ హెచ్చరిక చేయడం అగ్ర రాజ్య దురహంకారానికి, నాటో దేశాల వెడల చులకన భావనికి నిదర్శనం. ట్రంప్ హెచ్చరికలను ఐరోపా సమాఖ్య దేశాలు తీవ్రంగా పరిగణించాయి. తీవ్ర పదజాలంతో ఖండించాయి. దావోస్ జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం వార్షిక సమావేశాన్ని అందుకు వేదిక చేసుకున్నాయి.

ట్రంప్ సమావేశానికి రాకముందే వివిధ దేశాల నేతలు



వ్యతిరేకత వ్యక్తమైంది. ట్రంప్ ఆంక్షలు తమ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని భావించాయి.

వెనెజువెలాపై అమెరికా దాడితో కూటమి దేశాల్లో ఉన్న వ్యతిరేకత బయటపడింది. నాటోలోని ముఖ్య పెట్టుబడిదారీ దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా మొదలైన దేశాలు అమెరికా దాడిని వ్యతిరేకించాయి. స్వతంత్ర ప్రతిపత్తి కలిగి డెన్మార్క్ భూభాగంలో అంతర్భాగంగా ఉన్న గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో కలుపుకుంటామని, తమ దేశభద్రతకు గ్రీన్ లాండ్ అవసరమని, అందుకు అంగీకరించకపోతే దాడి చేసి ఆక్రమిస్తామని, బలపరచని దేశాలపై ఫిబ్రవరి 1 నుంచి 10% దిగుమతి సుంకం విధిస్తానని, ఆ తర్వాత కూడా ఒప్పందం కుదరకపోతే జూన్ నుంచి 25% సుంకం విధిస్తానని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను నాటో దేశాలు తీవ్రంగా ఖండించాయి. తన దేశప్రయోజనాలకు విరుద్ధంగా ఏ దేశం ఉన్నా సహించని ట్రంప్ చెప్పడమే కాకుండా గ్రీన్‌లాండ్ విషయంలో తనకు మద్దతు ఇవ్వని నాటో కూటమి దేశాలకు వ్యతిరేకంగా అనేక వ్యాఖ్యలు చేశాడు. దీన్ని గమనిస్తే నాటో కూటమి తన ట్రంప్ విధానాలను దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వాన ఉన్న ప్రపంచ వ్యవస్థకు ముగింపు పలికి ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాయి. బలవంతుల చట్టానికి లొంగిపోకూడదని, బెదిరింపులకు బదులు గౌరవాన్ని కోరుకుంటున్నామని, గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ వైఖరి నాటో కూటమికి చేటుచేస్తుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ పేర్కొన్నాడు. అమెరికా చెప్పే గాజా శాంతి బోర్డులో చేరటానికి ఫ్రాన్స్ నిరాకరించింది. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యూరప్ స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయం పెరిగిందని, ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ తెలిపాడు. బెల్జియం ప్రధాన మంత్రి బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ 27 దేశాల ఐరోపా సమాఖ్య ఒక కూడలిలో ఉందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా మద్దతు, తర్వాత ఎదుర్కొన్న దారుణ పరిస్థితుల నుంచి ఎలా బయటపడాలో నిర్ణయించుకోవాలన్నాడు. సంతోషకరంగా ఉండటం ఒక విషయం కాగా, దుర్భరమైన బానిసగా ఉండటం మరొకటి అని ట్రంప్ సుంకాలపై బెదిరింపుల గురించి డి వెవల్ వ్యాఖ్యానించాడు.

# గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

### పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి

దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీ గూడకు చెందిన బీటెక్



మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజరు లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.



తెలుగు దిన పత్రిక https://aksharagalam.com
# అక్షరగళం
నిజం..నిర్భయంగా
గ్రేటర్ -హైదరాబాద్



## చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరి కరుణించి కాపాడాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**అక్షరగళం, కుత్బుల్లాపూర్:** చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరి కరుణించి కాపాడాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ బాల్ రాజ్, కమిటీ సభ్యులు నర్సింహ ల, శంకర్ రెడ్డి, వంశీ గౌడ్, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.



### జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం
## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం కమిటీ సభ్యులు రూపొందించిన 2026 వ నూతన సంవత్సరం కాలమానాన్ని ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ని మర్యాదపూర్వకంగా కలిసి ఆవిష్కరించారు. అనంతరం జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం లోని నూతన కమిటీతోపాటు మహిళా సంఘం, యువజన విభాగం సంఘాలకు చెందిన నూతన కమిటీ సభ్యులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం నూతన కమిటీ అధ్యక్షులు వి. సుదర్శన్ సాగర్, ప్రధాన కార్యదర్శి భీమయ్య సాగర్, కోశాధికారివెంకటరమణ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ సాగర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి సాగర్, కోశాధికారి లావణ్య సాగర్, యువజన విభాగం అధ్యక్షులు సంపత్ సాగర్, ప్రధాన కార్యదర్శి కిషోర్ సాగర్, కోశాధికారి సుమన్ సాగర్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాంసాగర్, కన్వీనర్ శ్రీనివాస్ సాగర్, సభ్యులు సత్యనారాయణ సాగర్, కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, గోపాల్ సాగర్, శ్రీరాములు సాగర్, శ్రీనివాస సాగర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల అభివృద్ధిలో ఎల్లవేళల ముందు ఉంటా..

### ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

**అక్షరగళం, కుత్బుల్లాపూర్ :** ఆలయాల అభివృద్ధిలో ఎల్లవేళల ముందు ఉంటానని ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ లో శిల్పా పేరడైజ్ కల్చరల్ ఎండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి పూజ మహోత్సవంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. స్వామి వారి కృప ప్రజలందరిపై తప్పక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మధుసూదన్, సంబశివా రెడ్డి, జస్వంత్ , అజయ్ చౌదరి, దివాకర్ రెడ్డి, ప్రదీప్ తాళ్ళూరి, కురుమూర్తి,మహిళా నాయకురాలు లలిత, కృష్ణ మంజరి, శిల్పా పేరడైజ్ కల్చరల్ ఎండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీ, రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఒ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో,వాల్యూమేడ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆయనతో పాటు నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవి కిరణ్, రాఘవేంద్ర రావు, పెద్దిరెడ్డి సుజాత, కోలన్ వీరేందర్ రెడ్డి లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న వాల్యూమేడ్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్యూమేడ్ హాస్పిటల్ ఫౌండర్ వైద్యులు డాక్టర్ సతీష్ కుమార్, కైలాసం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాచుపల్లి నవీన్ కుమార్, హెల్త్ క్యాంప్ కమిటీ సభ్యులు విద్య సాగర్, సురేష్, రవీందర్, వినయ్, కిరణ్, శ్రవణ్, నాయకులు ప్రదీప్ తల్లూరి, మేకల మధుసూదన్, సాంబశివరెడ్డి, బొబ్బ శ్రీనివాస్, దివాకర్ రెడ్డి, బల్ రెడ్డి, కురుమూర్తి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం గాజుల రామారం డివిజన్ బాలాజీ లే ఔట్ నందు రూ.45.00 లక్షలతో అభివృద్ధి చేసిన కాలనీ పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి




గజిబిజి యాంత్రిక జీవితంలో మానసిక ప్రశాంతత, పిల్లలకు ఆటవిడుపు అందించడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ లేఔట్ సంక్షేమ సంఘం సభ్యులు, విశ్వనాథ్ రెడ్డి, అర్జున్ రావు, సతీష్ రెడ్డి, కాంతారావు, అనూప్ కుమార్, రవీందర్ రెడ్డి, సీతారామరెడ్డి, రాందాస్, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, కేశవ, కోటిరెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మక్సూద్ అలీ, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం దుండిగల్ సర్కిల్ దుండిగల్ లో నిర్వహించిన "దుండిగల్ ప్రీమియర్ లీగ్" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపి దృఢంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కొల్తూరు మల్లేష్, పాక్స్ ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు కమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, ధారా మహేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### బీఆర్ఎస్ ఎల్ పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**అక్షరగళం, కుత్బుల్లాపూర్:** అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకురుతుందని బీఆర్ఎస్ ఎల్ పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ శ్రీమాతా యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో యోగాచార్య పూజ శ్రీ జగన్ గురూజీ ఆధ్వర్యంలో ఆలయ 26 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ఎల్ పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్, కార్పొరేటర్లు రావుల శేషగిరి,కొలుకుల జగన్,మంత్రి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి. దేశాల్లు ముఖ్య అతిథులుగా హాజరై అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కార్తీక్, చందు, చరణ్, భాను,భవన్,మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు,డివిజన్ అధ్యక్షులు డి.విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,మక్సూద్, తెలంగాణ సాయి, సుంకరి చందు,దూలప్ప,చిన్నా చౌదరి,పి.రాములు గౌడ్, పి.సమ్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆనందయోగ మార్గమిదే



**భౌతికమైన సంపద ఎంత ఉన్నా అది ప్రాపంచిక సౌఖ్యాలు ఇవ్వగలదు. కానీ ఆనందాన్ని ఇవ్వలేదు. మన అంతరంగంలో జ్ఞానం పీఠం వేసుకొనే దాకా శాంతి లభించదు. ప్రకృతిని జయించానని విర్రవీగుతున్న మానవుడు తన భావోద్వేగాల మీద నియంత్రణ సాధించలేకపోతున్నాడు. వ్యక్తిగత జీవితంలోను, ఇతరులతో కలిసి నివసించే సహజీవనంలోను, ఉద్యోగ వ్యాపారాల్లోను తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నాడు. వీటన్నింటికీ విరుగుడు ధ్యాన, జ్ఞాన మార్గాలే!**

జీవితం ఒక ఆనంద సీమ అని అందరం అనుకుంటూ ఉంటాం. కానీ, చాలా మంది జీవితం ఎందుకంత నిర్లిప్తంగా ఉంటోంది? ఎందుకంటే మన జీవితంలో దేనికి స్థిరత్వం లేదు. ఏదీ శాశ్వతం కాదు. అయితే పరిణామక్రమంలో పరిణితి ఒక ప్రక్రియ. నిరంతరం చైతన్యశీలంగా ఉండటమే ఈ ప్రక్రియకున్న ఏకైక మార్గం. వ్యక్తుల అంతరంగాలు అనునిత్యం కొత్తదనాన్ని సంతరించుకోవాలి. అప్పుడే అవతలి వ్యక్తుల్లోని భిన్నత్వాన్ని, వ్యతిరేక తత్వాన్ని కూడా జీర్ణించుకోగలుగుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో ఇది జరగడం లేదు. కొత్తదనాన్ని సంతరించుకోని వారిలో స్వార్థం పెరుగుతూ వెళ్తుంది. సర్వ అశాంతులకూ, సమస్త సంఘర్షణలకూ అదే కారణమవుతుంది. స్వార్థశక్తులకు, మార్పునకు మధ్య జరిగే ఘర్షణ వల్లే అశాంతి ఏర్పడుతుందంటాడు బుద్ధుడు.

### తోటలో పువ్వుల్లా...

ప్రపంచంలో అందరూ ఒకరితో మరొకరికి సంబంధం లేకుండా బతకగలిగితే ఇన్ని సమస్యలు ఉండవు. ఎవరి అభిప్రాయాలు వారివి. కానీ ఒక సంఘంలో నివసిస్తున్నప్పుడు సహజీవనం అనివార్యమవుతుంది. ఇతరుల దృక్పథాల్ని, అభిప్రాయాల్ని గౌరవించాల్సి వస్తుంది. పరమ విరుద్ధమైన ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తుంది. సాధారణంగా మనతో ఏకీభవించేవారితో కలవటానికే మనం ఇష్టపడతాం. కానీ దాని వల్ల వృద్ధి ఉండదు. అభిప్రాయాల మధ్య ఘర్షణ, ఆలోచనలలో రాపిడీ ఉన్నప్పుడే ఎదుగుదల సాధ్యమవుతుంది. ఇతరుల వాదనలో ఉన్న సత్యాన్ని గ్రహించి, దానిని ఆచరించగలిగితే కొత్త మార్గాలు మన కళ్ల ముందు గోచరమవుతాయి. ఇతరులతో స్నేహంగా ఉండడం అంటే ప్రకృతితో స్నేహంగా, ఉండడమే. శరీరం కాలిపోయేంతటి ఎండలోనూ మనం జీవిస్తాం. దానికి పరమ విరుద్ధంగా ఉండే చలిలోనూ జీవిస్తాం. నిలువెల్లా తడిపి ముద్దచేసే వర్షంలోనూ జీవిస్తాం. వాటిలో మనం దేన్నీ ద్వేషించం. పరమ విభిన్నమైన వాతావరణ పరిస్థితుల్లో జీవించడానికి మనం సిద్ధమైనట్లే విభిన్నమైన వ్యక్తుల మధ్య జీవించడానికి కూడా మనం సిద్ధంగా ఉండాలి. మనం మన శత్రువుల్ని ప్రేమించగలంతటి ఉన్నతులం కాకపోవచ్చు. కానీ, మన ఆరోగ్యం , మన సంతోషం కోసమైనా కనీసం వారిని మన్నించి మరిచిపోవాలి. సాధారణంగా అందరికీ వైరుధ్యం అంటే ఒక వ్యతిరేకత ఉంటుంది. దాని నుంచి దూరంగా జరిగిపోవటానికి ప్రయత్నిస్తారు. కానీ దానిని అర్థం చేసుకుంటే గొప్ప సత్యాలు తెలుస్తాయి.

### దాంపత్యంలో....

పెళ్లిల్లు స్వర్గంలో నిర్ణయిస్తారు అంటారు. కానీ దాంపత్యం సరిగ్గా లేకపోతే ఆ జీవితాలు నరకకూపాలవుతాయి. దంపతుల హృదయాలలో కేవలం స్వార్థం మాత్రమే ఉంటే ఆ బంధం ఎంతో కాలం నిలబడదు. అడుగడుగునా తలెత్తే వైరుధ్యాలను అర్థం చేసుకొని, అసూయ, ఆగ్రహం, అనుమానం వంటి మానసిక స్థితులకు అతీతంగా ఉండటానికి సహనం కావాలి. ఔన్నత్యం మనిషిని దేవుడిగా మారుస్తుంది. హీనత్వం మనిషిని నిర్వీర్యం చేస్తుంది. ఇక్కడ మనం దేవతలంటే ఎవరో కూడా తెలుసుకోవాలి. దేవతలంటే సకల సద్గుణ సంపన్నులు అని కాదు.

ప్రపంచంలో ఎవరూ పరిపూర్ణులు కాదన్న సత్యాన్ని గుర్తించి వ్యవహరించే వారని అర్థం. ఇలాంటి ఔనత్యాన్ని కలిగినప్పుడు దాంపత్యం సజావుగా సాగిపోతుంది.

### మూలాలు పెకిలిస్తేనే...

అవగాహన, సహనం ఈ రెండు గుణాలతో వైరుధ్యాలను అధిగమించవచ్చు. ఇది సాధ్యం కానప్పుడు అశాంతి ప్రబలుతుంది. ప్రస్తుతం మనం అలాంటి పరిస్థితుల్లో ఉన్నాం. మునుపెన్నడూ లేనంతగా మనం శాంతి కోసం వెతుకుతున్నాం. ఇప్పుడు ఏర్పడిన అంశాంతి అంతా భౌతిక సంపద కోసం వెంపర్లాటం వల్ల వచ్చేదే. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో ప్రగతి సాధించిన అగ్రరాజ్యాలు కూడా ఈ సమస్యతోనే బాధపడుతున్నాయి. భౌతికమైన పురోగతి మనిషిని సంతోషపెట్టలేదనే సత్యాన్ని మానవాళి విస్మరించింది. దానికి మూల్యం చెల్లిస్తోంది. జ్ఞానం దాని వల్ల సంక్రమించే నీతి, ఉదాత్తత, ఇవి మాత్రమే శాశ్వతమైనవని గ్రహించిన రోజు శాశ్వతంగా శాంతి ఏర్పడుతుంది. ఆ శాంతి సాధనకు పునాదిగా నిలిచే జ్ఞానాన్ని సముపార్జించటానికి ధ్యానం తోడ్పడుతుంది.

మన దేశంలో సుప్రసిద్ధ బౌద్ధ గురువుల్లో వెన్ దీపాంకర ఒకరు. ఆయన ఒక సారి టిబెట్‌లో దమ్మతత్వం మీద ప్రసంగించటానికి వెళ్లారు. ఆయన తనతో పాటుగా ఒక వంట మనిషిని కూడా తీసుకువెళ్లాడు. ఆ వంట మనిషికి వంట సరిగ్గా రాదు. పైగా పేచీకోరు. అది గమనించిన కొందరు భక్తులు 'మీరు ఎందుకు ఆ వంట మనిషిని భరిస్తున్నారు? అతనిని వెనక్కి పంపేయండి. మీ అవసరాలు మేం చూసుకుంటాం' అని దీపాంకర వద్దకు వచ్చి ప్రశ్నించారు. అప్పుడు దీపాంకరుడు " అతన్ని నేను ఒక నౌకరుగా చూడటం లేదు. ఒక గురువుగా భావిస్తున్నాను. అతని అసమర్థత, పేచీకోరుతనం నాకు ప్రతి రోజూ పాఠాలు నేర్పుతూ ఉంటాయి. నాలో సహనాన్ని, నిబ్బరాన్ని పెంచుతూ ఉంటాయి.." అని సమాధానమిచ్చాడు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవటంలోనే మనిషి అసలైన సమర్థత దాగి ఉంటుంది.

# వృద్ధులకు ఆరోగ్య నియమాలు అవసరం



**పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు రోగ నిరోధక శక్తికి కావలసిన విటమిన్లను, శరీర పోషణకు కావలసిన పదార్థాలను కలిగిన పదార్థాలే కాకుండా శరీరానికి నూతనోత్సాహాన్నిచ్చే కాఫీ, టీ లాంటివి కూడా ఆహార పదార్థాల జాబితాలోకే వస్తాయి. ఈ విషయంలో వృద్ధులకు మరింత అవగాహన అవసరం అంటున్నారు వైద్యులు..**

పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు మనకు ప్రకృతి ప్రసాదం. అన్నంతో కూడా ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటేనే శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయి. వయసు పైబడిన తరువాత అనేక కారణాలరీత్యా ఆహార విషయాల్లోనూ కొన్ని నియమాలు పాటించక తప్పదు. వృద్ధులకు విటమిన్‌డి, కాల్షియం, విటమిన్ బి12, పీచు, పొటా షియం వంటి పోషకాల అవసరం ఎక్కువ. అందుకే వాటికి సంబంధించిన అవగాహన ఉంటే ఆ ఆహారాన్ని తీసుకునే వీలుంటుంది.

వయసు పైబడినవాళ్లు ఎప్పుడూ తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలు, ఆకు కూరలు, చేపలు తగినంతగా తీసుకోవటం ద్వారా విటమిన్‌డి, కాల్షియం పొందవచ్చు. ఇవి ఎముక పుష్టికి దోహదం చేస్తాయి.

చేపలు, సముద్ర ఆహారం, తేలికైన మాంసం నుంచి విటమిన్‌బి12 అందుతుంది.

సాధారణంగా వృద్ధాప్యంలో తప్పనిసరిగా వేధించే సమస్య మలబద్ధకం. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, ముడి బియ్యం లేదా దంపుడు బియ్యం వంటి పొట్టు తీయని ధాన్యం ఎక్కువగా తీసుకుంటే ఆ బాధ నుంచి తేలిగ్గా బయటపడొచ్చు. ఎందుకంటే వీటన్నింటిలోనూ పీచు అధికంగా ఉంటుంది.

పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న పాల పదార్థాలలో వృద్ధులకు అవసరమైన పొటాషియం కూడా ఉంటుంది.

అందరిలాగే వృద్ధులు కూడా నూనె పదార్థాలు, వేపుళ్లు తగ్గించడం మంచిది. ముఖ్యంగా నెయ్యి, డాల్డా వంటి సంతృప్త కొవ్వులు తగ్గించి పొద్దు తిరుగుడు నూనె వంటివి మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# అమ్మాయిలూ... ఆలస్యం వద్దు

**గడియారంతో పరుగులు పెట్టండే కెరీర్‌లో దూసుకెళ్లడం కష్టమే! కానీ ఆ క్రమంలో బయోలాజికల్ క్లాక్ దెబ్బతింటుందేమో గమనించారా? మరీ ముఖ్యంగా అమ్మాయిలు ఈ విషయంలో అప్రమత్తంగా లేకపోతే... గర్భధారణ, ప్రసవ సమస్యలు తప్పవు!**

మరీ చిన్న వయసులో 14 నుంచి 18 ఏళ్లలోపు గర్భం దాల్చినా కష్టమే! 30 ఏళ్లు దాటిన తర్వాత గర్భం దాల్చినా క్లిష్టమే! పెళ్లీడుకు తగిన వయసు 20 నుంచి 25 ఏళ్లు. ఈ వయసు కంటే ముందు గర్భాశయం పూర్తిగా వికసించి ఉండదు. గర్భం దాల్చడానికి తగినట్టుగా శరీరం ఎదిగి ఉండదు. 20 నుంచి 25 ఏళ్ల వయసులో నాణ్యమైన అండాలు విడుదలవుతాయి. తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టే వీలుంటుంది. 25 ఏళ్లు దాటినప్పటి నుంచి అండాల నాణ్యత సన్నగిల్లడం మొదలవుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన పిల్లలు కావాలని కోరుకునేవారు 30 ఏళ్లలోపే బిడ్డకు జన్మనివ్వాలి. వ్యక్తిగత కారణాలరీత్యా గర్భం దాల్చడాన్ని వాయిదా వేయాలనుకుంటే, అండాలను ఎగ్ బ్యాంక్‌లో నిల్వ చేసుకోవాలి. ఆ తరువాత అవసరమైనప్పుడు గర్భం దాల్చవచ్చు.

### ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకం

వేళకు నిద్ర, ఆహారం, వ్యాయామం గర్భధారణకు ఉపకరించే అంశాలు. భార్యాభర్తల్లో ఎలాంటి శారీరక అనారోగ్యం లేకపోయినా పిల్లలు కలగకపోవడానికి కొన్ని కారణాలున్నాయి. సమతులాహారం, క్రమం తప్పని వ్యాయామం, రోజుకు 8 గంటల నిద్ర.... వీటిని అనుసరించకపోతే శరీర జీవక్రియలు క్రమం తప్పుతాయి. నెలసరి సమస్యలు తలెత్తుతాయి. అండాల విడుదల అటకెక్కుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు సన్నగిల్లుతాయి. కాబట్టి వేళకు పోషకాహారం తీసుకుంటూ, కంటి నిండా నిద్రపోతూ, రోజుకి కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

### బయోలాజికల్ క్లాక్ దెబ్బతిందా?

పగటి వేళను నిద్రకు కేటాయిస్తూ, రాత్రి వేళ డెస్కులకు అతుక్కుపోయి పని చేసే ఉద్యోగినుల బయోలాజికల్ క్లాక్ అస్తవ్యస్తం అవడం సహజం. ఫలితం... నెలసరి స్రావాల్లో హెచ్చుతగ్గులు, తేదీల్లో తారుమార్లు. బయోలాజికల్ క్లాక్ పనితీరు దెబ్బతింటే శరీరంలో హార్మోన్ల విడుదలలోనూ అవకతవకలు చోటు చేసుకుంటాయి. దాంతో నెలసరి క్రమం తప్పుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు తగ్గుతాయి.

గర్భం నిలవకపోవడం, పదే పదే గర్భస్రావం జరగడం నేటి యువతులు ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య. ఈ సమస్యను వైద్య పరిభాషలో 'ఎంబ్రియో ఎలర్జీ' అంటారు. ఈ ఎలర్జీ కలిగిన వారి శరీరం అండాన్ని రిజెక్ట్ చేస్తుంది. దాంతో గర్భం దాల్చినా నెలసరి ఆగిపోదు. అండం గర్భాశయంలో నాటుకోకపోవడం మూలంగా గర్భం దాల్చినా, నెలసరి స్రావంతో పాటు పిండం బయటకు వచ్చేస్తుంది. ఇలా జరుగుతున్న విషయం ఎవరంతట వాళ్లు గ్రహించలేనంత సహజంగా జరిపోతూ ఉంటుంది. నెలసరి క్రమం తప్పక వస్తున్నప్పటికి, ఎటువంటి గర్భనిరోధక పద్ధతులూ పాటించకుండా ఏడాదిపాటు కాపురం చేసినా పిల్లలు కలగకపోతే వైద్యుల్ని సంప్రతించి ఎంబ్రియో ఎలర్జీ ఉందేమో నిర్ధరించుకోవాలి.



### గర్భం మధుమేహం

గర్భం దాల్చినప్పుడు మధుమేహం తలెత్తితే దాన్ని 'జెస్టేషనల్ డయాబెటిస్' అంటారు. గర్భం దాల్చే సమయానికే మధుమేహం ఉన్నా, లేకపోయినా ఈ స్థితి ఎవరికైనా తలెత్తవచ్చు. మరీ ముఖ్యంగా తల్లితండ్రులకు మధుమేహం ఉంటే, ఆ యువతులు గర్భం దాల్చినప్పుడు, జెస్టేషనల్ డయాబెటిస్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఒకసారి ఈ సమస్యకు గురయితే, ఆ మహిళలు జీవితాంతం మధుమేహంతో బాధపడవలసి ఉంటుంది. పుట్టే బిడ్డ కూడా అధిక బరువుతో పుట్టే అవకాశాలుంటాయి.

### అధిక రక్తపోటు ఉంటే?

అధిక రక్తపోటు ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు కచ్చితంగా రక్తపోటు పెరుగుతుంది. ఇలాంటి మహిళలు కూడా గర్భం దాల్చింది మొదలు వైద్యులను సంప్రతిస్తూ రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. అలాగే మూత్రపిండాలు, కాలేయం పనితీరులను పరిశీలించుకుంటూ ఉండాలి. అధిక రక్తపోటు ఉండి గర్భం దాల్చిన మహిళలకు మూర్ఛ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్తగా మెలగాలి.

### వరుస గర్భస్రావాలు

గర్భం దాల్చిన మూడు వారాల్లోపే కొందరికి గర్భస్రావం అయిపోతూ ఉంటుంది. ఇలాంటప్పుడు గర్భం దాల్చింది మొదలు వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకుంటూ అప్రమత్తంగా ఉండాలి. థైరాయిడ్ స్రావంలో అవకతవకలు, రక్తంలో చక్కెర స్థాయులు ఎక్కువ ఉండడం, క్రోమోజోమల్ డిజార్డర్లు.... మొదలైన సమస్యలు ఉన్నాయేమో వైద్యులు పరీక్షించి తదనుగుణ చికిత్సను అందిస్తారు. 'యాంటీబాడీ సింద్రోమ్' వల్ల కూడా అబార్షన్లు కలగవచ్చు. ఈ సమస్యలకు చికిత్సలున్నాయి. కాబట్టి వరుసగా గర్భస్రావం అవుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని కలవాలి.

# వానాకాలంలో పిల్లలు జాగ్రత్త..!

- ఇపుడిపుడే వర్షాలు ప్రారంభమవుతున్నాయి. వర్షం వస్తే పచ్చదనం పలకరిస్తుంది.. వాతావరణం చల్లబడుతుంది. అయితే ఈ వర్షంతో పాటు రకరకాల వ్యాధులు కూడా పలకరిస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉండే తల్లిదండ్రులు మరీ జాగ్రత్తగా ఉండాలి. వానచినుకుల్లో చిందులేయాలని పిల్లలు తెగ ఆరాటపడతారు. వానలో తడిస్తే మాత్రం జలుబు.. దానివెంటే దగ్గూ, జ్వరం వస్తుంది. ముఖ్యంగా వర్షాకాలంలోనే పిల్లలకి వ్యాధులు అతి సులువుగా వ్యాపిస్తాయి. అందుకే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.
- వర్షాకాలం అంటే ఇల్లయినా, పరిసరాలైనా సరే చిత్తడితో కూడుకుని ఉంటాయి. ముందుగా వర్షం నీళ్ల ఇంటిచుట్టూ ఎక్కడైనా ఉండే వాటిని తేసేయాలి. అలాగే ఉంచితే మాత్రం ఈగలు, దోమలకి స్వాగతం పలికినట్లే. తద్వారా పిల్లలకి సులువుగా కలరా, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. అంతేనా అలర్జీలు, ఇన్‌ఫెక్షన్లు పిల్లల్ని త్వరగా అటాక్ చేసేది వర్షాకాలంలోనే.



- తడి బట్టలను, తడి టవల్స్‌ను ఇంట్లో ఉంచితే బాక్టీరియా, ఫంగస్ అభివృద్ధి చెందుతుంది. అందుకే వాటిని గాలి తగిలేట్లు ఆరేయాలి.

మృదువైన యాంటీబాక్టీరియా సోప్‌తో కనీసం రోజుకు రెండుసార్లు పిల్లలకి స్నానం చేయించాలి.

- వానాకాలంలో పిల్లలకి మలేరియా వంటి జబ్బులు వచ్చే ప్రమాదముంది. తాగే నీళ్ల కలుషితం కాకుండా చూసుకోవాలి. తాజా ఆహారాన్నే తీసుకోవాలి. వర్షాకాలంలో పిల్లల జీర్ణక్రియ తగ్గుతుంది.
- ఇంటి ఫుడ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ ఆహారంలో అల్లం, పసుపు లాంటి యాంటీఆక్సిడెంట్స్ ఉండేట్లు చూసుకోవటం ఉత్తమం. వేడి ఆహారాన్ని మాత్రమే పిల్లలకి పెట్టాలి. పచ్చిగుడ్డు, ఫ్రూట్ సలాడ్, లస్సీ, బటర్‌మిల్క్‌లకు దూరంగా ఉంచాలి.
- ప్యూరిఫైర్డ్ నీళ్ల పిల్లలకి తాగించాలి. లేకుంటే నీటిని కాచి వడబోసి తాగించాలి. దీని వల్ల సాధ్యమైనంత వరకు పిల్లల జోలికి వ్యాధులు దాదాపు రావు.
- ఇంట్లోని కూలర్లు, ఫ్లవర్‌వాజ్‌లను శుభ్రంగా ఉంచాలి. ఏ.సి.లను వానాకాలం వాడకపోవటం మంచిది. ఇక పిల్లల పాదాలను శుభ్రంగా ఉంచాలి. దీంతో పాటు పిల్లల షూస్‌ని క్లీన్‌గా ఉంచాలి.
- వర్షాకాలంలో లైట్ కాటన్, లూజ్ క్లోత్స్‌ని పిల్లలకి వేయాలి. పిల్లలు బయట ఆడుకొని వచ్చాక శుభ్రపరచాలి.
- వానాకాలంలో పిల్లల గోర్లలో చేరుకున్న మట్టిని క్లీన్ చేయాలి. ఎందుకంటే పిల్లలు తరచూ వేళ్లను నోట్లో పెట్టుకోవడం వల్ల కడుపునొప్పి సమస్యలు వస్తాయి... మొత్తానికి వానాకాలం వచ్చే వ్యాధుల బారినుండి పిల్లల్ని కాపాడాలంటే ముందు జాగ్రత్తలే శరణ్యం.

# చినుకుల్లో చకచకా!

**వర్షంలో చెప్పులు తడిస్తే చికాకు అనిపిస్తుంది. అలాగని చెప్పులు లేకుండా అడుగు బయట పెట్టలేం. మనకు ఇష్టమైన చెప్పుల్నీ ~~ఈ~~ వర్షాల్లో వేసుకోలేము. ~~ఈ~~ సీజన్‌లో ఎలాంటి చెప్పులు వేసుకోవాలి? పాదాల సంరక్షణ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

**జెల్లీషూస్:** ఒకప్పటి స్టయిలే ఇది! జెల్లీషూస్‌ను కాలేజీ అమ్మాయిలు మొదలుకొని గృహిణుల వరకు అందరూ ఇష్టపడేవారు. అయితే అప్పట్లో భిన్నమైన రంగుల్లో, స్టయిల్స్‌లో దొరికేవి కావు. ఇప్పుడు మార్కెట్‌లో రోజుకొక డిజైన్‌తో దర్శనమిస్తున్నాయివి. జెల్లీషూస్ వర్షాకాలంలో భలే సౌఖ్యం. ఒకవేళ నీళ్లలో తడిచినా ఫర్లేదు. క్షణాల్లో తేమ ఆరిపోతుంది. షూస్‌కు పైన రంధ్రాలు ఉంటాయి కాబట్టి కాళ్లకు గాలిసోకి.. తేమతో వచ్చే ఇన్‌ఫెక్షన్లు రావు. నీళ్లలో నడిచినా షూస్ పాడవ్వవు.

**గమ్‌బూట్స్:** ఈ సీజన్‌లో ఎప్పుడు వర్షం వస్తుందో ఊహించలేము. ఏ లెదర్ చెప్పులో వేసుకుంటే పాడైపోతాయి. స్లిప్పర్స్ అయితే జారే ప్రమాదం ఉంది. అందుకే గమ్‌బూట్స్ తొడిగితే ఏ సమస్యా ఉండదు. ఇవి మెత్తటి ప్లాస్టిక్, ఫైబర్‌లతో తయారవుతాయి. కాబట్టి నీళ్లలో గంటలకొద్దీ నానినా ఏ ఢోకా ఉండదు. రబ్బరుకు నీటిని పీల్చుకునే గుణం ఉండదు. తెగిపోవడమూ అరుదు. ఇంట్లో ఒక జత గమ్‌బూట్స్ ఉంటే మంచిది. వరుసగా వానలు పట్టుకున్నప్పుడు.. ఇవెంతో ఉపకరిస్తాయి. అందులోను వీటి ధర కూడా చాలా చౌక.

**ఫ్లోటర్స్:** వర్షాకాలంలో కాలేజీ అమ్మాయిలు.. తమకు ఇష్టమైన చెప్పులు వేసుకునే అవకాశం ఉండదు. అలాగని వర్షాకాలంలో రబ్బరు చెప్పులు వేసుకోవడమూ ఇష్టం ఉండదు. అందుకే ట్రెండీ, స్టయిల్స్‌ను కోరుకునే వారు ఫ్లోటర్స్‌ను ఎంచుకోవచ్చు. పాదానికి బెల్టు బిగుతుగా ఉంటుంది కాబట్టి.. వేగంగా నడిచేందుకూ ఇబ్బంది ఉండదు.

**యె జెలో శాండిల్స్:** ఒక ప్రత్యేకమైన సింథటిక్‌తో తయారుచేసిన చెప్పల్స్ ఇవి. చూసేందుకు అద్భుతమైన



షైనింగ్‌తో కనిపిస్తాయి. వీటిని ఎంచక్కా వర్షాకాలంలో వాడుకోవచ్చు. జెలోశాండిల్స్‌ను వీలైనంత వరకు వేడి తగిలే ప్రాంతంలో ఉంచకూడదు. బ్రష్‌తో పాలిష్ చేయొద్దు. పొడిబట్టతోనే తుడవాలి. వీటిలో హైహీల్స్ చెప్పులు కొనకపోవడమే మేలు. ఒక్కోసారి జారే ప్రమాదం ఉంది. సల్వార్‌కమీజ్, పంజాబ్‌డ్రెస్, జీన్స్‌ప్యాంట్లలోకి జెలో శాండిల్స్ అదుర్స్!

**ఆక్వావేవ్ వాటర్ షూస్:** తొడుక్కోవడం, వదలడం బహు తేలిక. వర్షాకాలంలో సముద్రతీర ప్రాంతాల్లోని బీచ్‌లు లేదంటే నదుల వద్దకు వెళ్లినప్పుడు, స్విమ్మింగ్ పూల్స్ దగ్గరా ఎంతో ఉపకరిస్తాయి. ఈ షూస్‌తో మెత్తటి ఇసుకలోను, తడిమట్టిలోను నడవడం సులభం. షూస్ అడుగుభాగంలోని రబ్బర్ టెక్చర్ వల్ల నడకకు పట్టు లభిస్తుంది. జారిపడే అవకాశమే ఉండదు.

**ఫ్లిప్‌ఫాప్:** మనం రోజు వేసుకునే స్లిప్పర్స్‌లాంటివే ఇవి. మన చెప్పుల స్టాండ్‌లో.. ఫ్లిప్‌ఫాప్ చెప్పులు సైతం ఒక జత తప్పనిసరి. వర్షంలో టక్కున బయటికి వెళ్లాల్సి వస్తే.. వీటిని వేసుకోవచ్చు. ఇంట్లోనూ వాడుకోవచ్చు. కేవలం వర్షాకాలంలోనే కాకుండా అన్ని సీజన్లలోను ఆల్‌ఇన్‌వన్‌లా పనికొస్తాయి.

### ఎలాంటివి వేసుకోకూడదు?

వర్షాకాలంలో కాన్వాస్ షూస్ జోలికి వెళ్లకండి. తడి పట్టుకుంటే ఒక పట్టాన వదలవు. మూడునాలుగుసార్లు వర్షంలో తడిస్తే ఇక పనికిరావు. పడేయాల్సిందే!

ఫార్మల్ షూస్, లెదర్ షూస్‌లను కూడా వాడకపోవడం మేలు. తోలుతో తయారైనవి కాబట్టి నీళ్లకు తడిస్తే త్వరగా దెబ్బతింటాయి. అందులోను దుర్వాసనను వెదజల్లుతాయి. తద్వార ఇన్ఫెక్షన్లు రావొచ్చు.

సాక్స్‌లు లేని షూకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షంలో సాక్సులు నానిపోయి.. చికాకు తెప్పిస్తాయి. తడి వల్ల కాళ్లు నవ్వలుపెట్టి.. ఎర్రటి నీటి బొబ్బలు వచ్చే ప్రమాదం ఉంది. హైహీల్స్ అస్సలు వేసుకోవద్దు. వర్షంలో రోడ్లు తడిచిపోతాయి. సహజంగానే హైహీల్స్ చెప్పులతో నడకే ఇబ్బంది. అలాంటిది వర్షాల్లో జారే ప్రమాదం లేకపోలేదు.





# జన సంద్రంగా మేడారం

## సమ్మక్క-సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

- భక్తులతో కోలాహలంగా మేడారం జాతర
- పిల్లల భద్రత కోసం రిస్ట్ బ్యాండ్‌లు
- భక్తజనంతో నిండిపోయిన ఆర్టీసీ బస్సులు
- అక్కడే గుడారాలు ఏర్పాటు చేసుకుంటున్న భక్తులు
- ఏఐ ఆధారిత డ్రోన్లతో రక్షణ ఏర్పాట్లు
- రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే దారిలో రిస్ట్ బ్యాండ్ కేంద్రాలు

మేడారం మహాజాతరకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ నెల 28 నుంచి జాతర ఘనంగా ప్రారంభం అవుతుండటంతో గద్దెలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇవాళ ఆదివారం కావడంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో భక్తులు భారీగా తరలి



వస్తున్నారు.

జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు చీర, సారె, పసుపు, కుంకుమలు సమర్పించి బంగారం మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలోనే కాకుండా అడవుల్లో మేకలు, కోళ్లను కోసుకొని చెట్ల కింద విడిది ఏర్పాటు చేసుకుంటున్నారు. అటవీ ప్రాంతంలో స్వచ్ఛమైన ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సంతోషంగా కుటుంబాలతో సేద తీరుతున్నారు. భక్తులు బస్సులు, కార్లు, డీసీఎంలు ఇలా ప్రైవేటు వాహనాల్లో ఒకేసారి రావడంతో తాడ్వాయి-మేడారం దారిలో ట్రాఫిక్ ఏర్పడి నెమ్మదిగా కదులుతున్నాయి.

### నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ :

మరో రెండు రోజుల్లో వనదేవతల మహాజాతర వైభవంగా ప్రారంభం కానుంది. జాతరకు ముందే భక్తుల రద్దీ యధావిధిగా కొనసాగుతూనే ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ రేయింబవళ్లు అక్కడే ఉండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు చేపట్టారు. జాతరకు వచ్చే బాలింతలు పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. జంపన్నవాగు పొడువునా వాటర్ ట్యాపులు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు.

ఇక మేడారంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి సీతక్కతో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మహా జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4 వేల స్పెషల్ బస్సులను రాష్ట్ర నలుమూలల నుంచి నడుపుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అవసరాన్ని బట్టి బస్సులు సంఖ్యను




పెంచేందుకు రవాణా శాఖ సిద్ధంగా ఉందని వెల్లడించారు. మహాజాతరకు వచ్చే మహిళలు ఉచిత బస్సులను వినియోగించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహాజాతరకు మరో రెండు రోజులే సమయం ఉండడంతో అధికారులు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పారిశుధ్య నిర్వహణ నుంచి నిరంతర నీటి సరఫరా వరకూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

మేడారం జాతరలో చిన్నారులు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసు శాఖ వినూత్నంగా చేపట్టిన మేడారం 2.0లో భాగంగా టీజీ క్వెస్ట్ విధానాన్ని అమలు చేస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్ల వ్యవస్థ సహకారంతో దారి తప్పిపోయిన వారిని గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం కోసం చిల్డ్రన్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ (సీటీఎంఎస్) రూపొందించారు. రాష్ట్రం నలుమూలల నుంచి మేడారం వచ్చే మార్గాల్లోనే రిస్ట్ బ్యాండ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో పిల్లలు, వృద్ధుల పేరు, సంరక్షకుడి పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకొని క్యూఆర్ కోడ్ ముద్రించిన రిస్ట్ బ్యాండ్‌ను చేతికి వేస్తున్నారు. జాతరలో తప్పిపోతే దాన్ని స్కాన్ చేసి సులువుగా చిరునామా తెలియడంతో కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రక్రియ చేపడతారు.

షామియానాలు, డేరాలు వేసుకొని బస : సమ్మక్క-సారలమ్మల జాతరకు మొక్కులు సమర్పించడానికి వచ్చే భక్తులు రెండు, మూడు రోజులు మేడారంలోనే ఉంటారు. అందుకే కాలకృత్యాలు తీర్చుకొనేందుకు తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానాలకు జంపన్నవాగు, వంటలు ఆరుబయట చేసుకొనే వీలున్నా రాత్రి వేళల్లో నిద్రించేందుకు మాత్రం గుడారాలే ఆధారం. కొందరు ఖాళీ జాగాల్లో వెంట తెచ్చుకున్న షామియానాలు, డేరాలు వేసుకొని బస చేస్తున్నారు. టెంటు సామగ్రి తెచ్చుకోని వారిని దృష్టిలో పెట్టుకొని ఇక్కడి ఖాళీ జాగాల్లో పట్టాలతో గుడారాలు వేసి అద్దెకిచ్చే వ్యాపారం చాలాకాలంగా జరుగుతోంది. ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికొచ్చి భూమిని లీజుకు తీసుకొని మరీ అద్దె గుడారాల వ్యాపారం చేస్తుంటారు.

### మేడారం 2.0లో టీజీ క్వెస్ట్ విధానం:

వనదేవతల మహా జాతరలో చిన్నారులు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసు శాఖ వినూత్నంగా చేపట్టిన మేడారం 2.0లో భాగంగా టీజీ క్వెస్ట్ విధానాన్ని



అమలు చేస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్ల వ్యవస్థ సహకారంతో దారి తప్పిన వారిని గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం కోసం చిల్డ్రన్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ (సీటీఎంఎస్) రూపొందించారు. రాష్ట్రం నలుమూలల నుంచి మేడారం వచ్చే దారుల్లో రిస్ట్ బ్యాండ్ కేంద్రాలను ఏర్పాటు



చేశారు. వాటిలో పిల్లలు, వృద్ధుల పేరు, సంరక్షకుడి పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకొని క్యూఆర్ కోడ్ ముద్రించిన రిస్ట్ బ్యాండ్‌ను అందిస్తారు. జాతరలో తప్పిపోతే దాన్ని స్కాన్ చేసి సులువుగా చిరునామా తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు.

### రిస్ట్ బ్యాండ్ వేసే కేంద్రాలు ఇవే:

హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానం, ఉప్పల్, హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, కరీంనగర్, పరకాల, పెద్దపల్లి, మంథని, ఏటూరునాగారం, కాటారం బస్టాండ్లు, వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో రిస్ట్ బ్యాండ్ వేసే కేంద్రాలు ఉన్నాయి. జాతరలో క్రితంసారి 30 వేల మంది వరకు తప్పిపోయిన నేపథ్యంలో ఈసారి వొడాఫోన్-ఐడియాతో కలిసి 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను సిద్ధం చేశారు. పిల్లలు, వృద్ధుల వివరాలను నమోదు చేసుకొని వారికి జియోట్యాగ్‌లు వేస్తారు.

# ఓటర్ల దినోత్సవమే నాటకం

- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఈసీ
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్‌పై మమతా ఫైర్-
- బీజేపీ తరఫున పనిచేస్తున్న ఈసీ అంటూ ఘాటు ఆరోపణలు
- ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం చేస్తున్నారన్న వ్యాఖ్యలు

జాతీయ ఓటర్ల దినోత్సవం వేళ ఎన్నికల కమిషన్ తీరుపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే ధ్వంసం చేస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారమంతా బీజేపీ ప్రయోజనాల కోసమే జరుగుతోందని మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### ధైర్యం చేస్తోందా: మమత

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను 'దారుణమైన నాటకంగా అభివర్ణించిన ఆమె, ఈ సందర్భంలోనే ఎక్స్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "బీజేపీ అనే తమ మాస్టర్ తరఫున ప్రతిపక్షాలను నలిపేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే కూల్చేస్తున్న ఎన్నికల కమిషన్, ఇంకా ఓటర్ల దినోత్సవం జరుపుకోవడానికి ధైర్యం చేస్తోందా" అంటూ ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ప్రస్తుతం హిస్ మాస్టర్స్ వాయిస్‌లా వ్యవహరిస్తోందని, ప్రజల ఓటు హక్కులను లాక్కునే పనిలో బిజీగా ఉందని మమతా ఆరోపించారు. "ప్రజల ఓటు హక్కులను హరిస్తూనే, ఓటర్ల దినోత్సవం అంటూ వేడుకలు జరపడం నిజంగా బాధాకరం. ఈ సంస్థ ప్రవర్తన నాకు తీవ్రంగా కలిచివేస్తోంది" అని ఆమె పేర్కొన్నారు.

### ప్రజలను వేధిస్తున్నారు!

ప్రత్యేకంగా బంగాల్‌లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఆమె అభ్యంతరం వ్యక్తం



చేశారు. ఎన్నికల జాబితాల సవరణను అత్యంత తొందరపాటు చర్యగా చేపడుతున్నారని, దీని వెనుక రాజకీయ ఉద్దేశాలున్నాయని మమతా ఆరోపించారు. ప్రజల పేర్లు తొలగించడం, అనవసరమైన సాంకేతిక కారణాలు చూపిస్తూ ఓటు హక్కును నిరాకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోపాల పేరుతో కొత్త కొత్త కారణాలు వెతుక్కుంటూ ప్రజలను వేధిస్తున్నారు. వారి ఎన్నికల హక్కులను హరించడమే లక్ష్యంగా ఈ చర్యలు సాగుతున్నాయి" అని ఆమె ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైన ఓటు హక్కును కాపాడాల్సిన సంస్థే, అదే హక్కును కాలరాస్తోందని ఆమె విమర్శించారు.

ఇటీవల కాలంలో ఎన్నికల కమిషన్ నిర్ణయాలపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బెంగాల్‌లో ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియపై అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మమతా చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం అది కేంద్రంలోని అధికార పార్టీ ప్రభావానికి లోనైందన్న ఆరోపణలను మమతా మరింత బలంగా వినిపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా కమిషన్ వ్యవహరిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

### ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్!

జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచేందుకు, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి నిర్వహించే కార్యక్రమమని గుర్తు చేశారు. అలాంటి రోజునే ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె వ్యాఖ్యానించారు. మమతా వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. అయితే ఈ వ్యవహారం రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్, అలాగే ప్రతిపక్షాల మధ్య ఈ అంశంపై వాదనలు కొనసాగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మమతా చేసిన ఆరోపణలు రాబోయే ఎన్నికల ముందు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేసే అవకాశం ఉందని అంటున్నారు.

# 22 గంటల పోరాటం వృథా..

### నాంపల్లి అగ్నిప్రమాదానికి అసలు కారణం ఏంటి

హైదరాబాద్,జనవరి 25 (అక్షరగళం): హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో సంభవించిన భారీ అగ్నిప్రమాదం చివరికి పెను విషాదంతో ముగిసింది. ఫర్నిచర్ దుకాణంలో చెలరేగిన మంటలు ఒక అందమైన భవిష్యత్తు ఉన్న కుటుంబాన్ని, చిన్నారులను బలితీసుకున్నాయి. దాదాపు ఒక రోజు పాటు సాగిన సహాయక చర్యలు నిష్ఫలమవ్వడంతో సర్వత్రా ఆవేదన వ్యక్తమవుతోంది. హైదరాబాద్ నాంపల్లిలోని ఒక ఫర్నిచర్ షాపులో నిన్న చెలరేగిన భారీ అగ్నిప్రమాదం ఆ ప్రాంతాన్ని శ్మశానవైరాగ్యంతో నింపేసింది. మంటలు ఎగసిపడిన సమయంలో భవనం పై అంతస్తుల్లో ఐదుగురు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. వారిని కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్ సుమారు 22 గంటల పాటు అవిశ్రాంతంగా పోరాడారు. క్రేన్ల సాయంతో భవనంలోకి వెళ్లేందుకు ప్రయత్నించినా, దట్టమైన పొగ, విపరీతమైన వేడి వల్ల లోపలికి వెళ్లడం అసాధ్యంగా మారింది. చివరికి మంటలు అదుపులోకి వచ్చాక లోపలికి వెళ్లిన సిబ్బందికి హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. భవనంలో చిక్కుకున్న ఐదుగురు అప్పటికే మరణించారు. మృతుల్లో ఎనిమిదేళ్ల ప్రణీత్, పదకొండేళ్ల అఖిల్ వంటి పసిపిల్లలు ఉండటం చూసి స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. వీరితో పాటు ఇంతియాజ్ (28), హబీబ్ (32), బేబీ (45) కూడా ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయినట్లు సమాచారం. సహాయక సిబ్బంది మృతదేహాలను అతి కష్టం మీద వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఫర్నిచర్ షాపులో ఉన్న కెమికల్స్ వల్ల మంటలు వ్యాపించాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భవనంలో సరైన ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదని ప్రాథమికంగా తెలుస్తోంది.




ఇరుకైన సందులు ఉండటం వల్ల ఫైర్ ఇంజన్లు లోపలికి వెళ్లడం కూడా కష్టమైందని అధికారులు చెబుతున్నారు. ఒక చిన్న అజాగ్రత్త ఐదుగురి ప్రాణాలను బలితీసుకోవడం నగరవాసులను గ్భ్రాంతికి గురిచేసింది. ప్రభుత్వం ఈ ఘటనపై సీరియస్ అయింది. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించే అవకాశం ఉంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నగరంలోని పాత భవనాలు, ఫర్నిచర్ దుకాణాలపై తనిఖీలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. తన కళ్ల ముందే పిల్లలు మంటల్లో కాలిపోతుంటే ఏమీ చేయలేకపోయిన తండ్రి ఆవేదన చూస్తుంటే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. ఈ ఘటన హైదరాబాద్ చరిత్రలో మరో చీకటి రోజుగా మిగిలిపోయింది.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం





## ఆనందయోగ మార్గమిదే



**భౌతికమైన సంపద ఎంత ఉన్నా అది ప్రాపంచిక సౌఖ్యాలు ఇవ్వగలదు. కానీ ఆనందాన్ని ఇవ్వలేదు. మన అంతరంగంలో జ్ఞానం పీఠం వేసుకొనే దాకా శాంతి లభించదు. ప్రకృతిని జయించానని విర్రవీగుతున్న మానవుడు తన భావోద్వేగాల మీద నియంత్రణ సాధించలేకపోతున్నాడు. వ్యక్తిగత జీవితంలోను, ఇతరులతో కలిసి నివసించే సహజీవనంలోను, ఉద్యోగ వ్యాపారాల్లోను తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నాడు. వీటన్నింటికీ విరుగుడు ధ్యాన, జ్ఞాన మార్గాలే!**

జీవితం ఒక ఆనంద సీమ అని అందరం అనుకుంటూ ఉంటాం. కానీ, చాలా మంది జీవితం ఎందుకంత నిర్లిప్తంగా ఉంటోంది? ఎందుకంటే మన జీవితంలో దేనికి స్థిరత్వం లేదు. ఏదీ శాశ్వతం కాదు. అయితే పరిణామక్రమంలో పరిణితి ఒక ప్రక్రియ. నిరంతరం చైతన్యశీలంగా ఉండటమే ఈ ప్రక్రియకున్న ఏకైక మార్గం. వ్యక్తుల అంతరంగాలు అనునిత్యం కొత్తదనాన్ని సంతరించుకోవాలి. అప్పుడే అవతలి వ్యక్తుల్లోని భిన్నత్వాన్ని, వ్యతిరేక తత్వాన్ని కూడా జీర్ణించుకోగలుగుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో ఇది జరగడం లేదు. కొత్తదనాన్ని సంతరించుకోని వారిలో స్వార్థం పెరుగుతూ వెళ్తుంది. సర్వ అశాంతులకూ, సమస్త సంఘర్షణలకూ అదే కారణమవుతుంది. స్వార్థశక్తులకు, మార్పునకు మధ్య జరిగే ఘర్షణ వల్లే అశాంతి ఏర్పడుతుందంటాడు బుద్ధుడు.

### తోటలో పువ్వుల్లా...

ప్రపంచంలో అందరూ ఒకరితో మరొకరికి సంబంధం లేకుండా బతకగలిగితే ఇన్ని సమస్యలు ఉండవు. ఎవరి అభిప్రాయాలు వారివి. కానీ ఒక సంఘంలో నివసిస్తున్నప్పుడు సహజీవనం అనివార్యమవుతుంది. ఇతరుల దృక్పథాల్ని, అభిప్రాయాల్ని గౌరవించాల్సి వస్తుంది. పరమ విరుద్ధమైన ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తుంది. సాధారణంగా మనతో ఏకీభవించేవారితో కలవటానికే మనం ఇష్టపడతాం. కానీ దాని వల్ల వృద్ధి ఉండదు. అభిప్రాయాల మధ్య ఘర్షణ, ఆలోచనలలో రాపిడీ ఉన్నప్పుడే ఎదుగుదల సాధ్యమవుతుంది. ఇతరుల వాదనలో ఉన్న సత్యాన్ని గ్రహించి, దానిని ఆచరించగలిగితే కొత్త మార్గాలు మన కళ్ల ముందు గోచరమవుతాయి. ఇతరులతో స్నేహంగా ఉండడం అంటే ప్రకృతితో స్నేహంగా, ఉండడమే. శరీరం కాలిపోయేంతటి ఎండలోనూ మనం జీవిస్తాం. దానికి పరమ విరుద్ధంగా ఉండే చలిలోనూ జీవిస్తాం. నిలువెల్లా తడిపి ముద్దచేసే వర్షంలోనూ జీవిస్తాం. వాటిలో మనం దేన్నీ ద్వేషించం. పరమ విభిన్నమైన వాతావరణ పరిస్థితుల్లో జీవించడానికి మనం సిద్ధమైనట్లే విభిన్నమైన వ్యక్తుల మధ్య జీవించడానికి కూడా మనం సిద్ధంగా ఉండాలి. మనం మన శత్రువుల్ని ప్రేమించగలంతటి ఉన్నతులం కాకపోవచ్చు. కానీ, మన ఆరోగ్యం , మన సంతోషం కోసమైనా కనీసం వారిని మన్నించి మరిచిపోవాలి. సాధారణంగా అందరికీ వైరుధ్యం అంటే ఒక వ్యతిరేకత ఉంటుంది. దాని నుంచి దూరంగా జరిగిపోవటానికి ప్రయత్నిస్తారు. కానీ దానిని అర్థం చేసుకుంటే గొప్ప సత్యాలు తెలుస్తాయి.

### దాంపత్యంలో....

పెళ్లిల్లు స్వర్గంలో నిర్ణయిస్తారు అంటారు. కానీ దాంపత్యం సరిగ్గా లేకపోతే ఆ జీవితాలు నరకకూపాలవుతాయి. దంపతుల హృదయాలలో కేవలం స్వార్థం మాత్రమే ఉంటే ఆ బంధం ఎంతో కాలం నిలబడదు. అడుగడుగునా తలెత్తే వైరుధ్యాలను అర్థం చేసుకొని, అసూయ, ఆగ్రహం, అనుమానం వంటి మానసిక స్థితులకు అతీతంగా ఉండటానికి సహనం కావాలి. ఔన్నత్యం మనిషిని దేవుడిగా మారుస్తుంది. హీనత్వం మనిషిని నిర్వీర్యం చేస్తుంది. ఇక్కడ మనం దేవతలంటే ఎవరో కూడా తెలుసుకోవాలి. దేవతలంటే సకల సద్గుణ సంపన్నులు అని కాదు.

ప్రపంచంలో ఎవరూ పరిపూర్ణులు కాదన్న సత్యాన్ని గుర్తించి వ్యవహరించే వారని అర్థం. ఇలాంటి ఔనత్యాన్ని కలిగినప్పుడు దాంపత్యం సజావుగా సాగిపోతుంది.

### మూలాలు పెకిలిస్తేనే...

అవగాహన, సహనం ఈ రెండు గుణాలతో వైరుధ్యాలను అధిగమించవచ్చు. ఇది సాధ్యం కానప్పుడు అశాంతి ప్రబలుతుంది. ప్రస్తుతం మనం అలాంటి పరిస్థితుల్లో ఉన్నాం. మునుపెన్నడూ లేనంతగా మనం శాంతి కోసం వెతుకుతున్నాం. ఇప్పుడు ఏర్పడిన అంశాంతి అంతా భౌతిక సంపద కోసం వెంపర్లాటం వల్ల వచ్చేదే. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో ప్రగతి సాధించిన అగ్ర రాజ్యాలు కూడా ఈ సమస్యతోనే బాధపడుతున్నాయి. భౌతికమైన పురోగతి మనిషిని సంతోషపెట్టలేదనే సత్యాన్ని మానవాళి విస్మరించింది. దానికి మూల్యం చెల్లిస్తోంది. జ్ఞానం దాని వల్ల సంక్రమించే నీతి, ఉదాత్తత, ఇవి మాత్రమే శాశ్వతమైనవని గ్రహించిన రోజు శాశ్వతంగా శాంతి ఏర్పడుతుంది. ఆ శాంతి సాధనకు పునాదిగా నిలిచే జ్ఞానాన్ని సముపార్జించటానికి ధ్యానం తోడ్పడుతుంది.

మన దేశంలో సుప్రసిద్ధ బౌద్ధ గురువుల్లో వెన్ దీపాంకర ఒకరు. ఆయన ఒక సారి టిబెట్‌లో దమ్మ తత్వం మీద ప్రసంగించటానికి వెళ్లారు. ఆయన తనతో పాటుగా ఒక వంట మనిషిని కూడా తీసుకువెళ్లాడు. ఆ వంట మనిషికి వంట సరిగ్గా రాదు. పైగా పేచీకోరు. అది గమనించిన కొందరు భక్తులు 'మీరు ఎందుకు ఆ వంట మనిషిని భరిస్తున్నారు? అతనిని వెనక్కి పంపేయండి. మీ అవసరాలు మేం చూసుకుంటాం' అని దీపాంకర వద్దకు వచ్చి ప్రశ్నించారు. అప్పుడు దీపాంకరుడు " అతన్ని నేను ఒక నౌకరుగా చూడటం లేదు. ఒక గురువుగా భావిస్తున్నాను. అతని అసమర్థత, పేచీకోరుతనం నాకు ప్రతి రోజూ పాఠాలు నేర్పుతూ ఉంటాయి. నాలో సహనాన్ని, నిబ్బరాన్ని పెంచుతూ ఉంటాయి.." అని సమాధానమిచ్చాడు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవటంలోనే మనిషి అసలైన సమర్థత దాగి ఉంటుంది.

---

## వృద్ధులకు ఆరోగ్య నియమాలు అవసరం

**పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు రోగ నిరోధక శక్తికి కావలసిన విటమిన్లను, శరీర పోషణకు కావలసిన పదార్థాలను కలిగిన పదార్థాలే కాకుండా శరీరానికి నూతనోత్సాహాన్నిచ్చే కాఫీ, టీ లాంటివి కూడా ఆహార పదార్థాల జాబితాలోకే వస్తాయి. ఈ విషయంలో వృద్ధులకు మరింత అవగాహన అవసరం అంటున్నారు వైద్యులు..**



పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు మనకు ప్రకృతి ప్రసాదం. అన్నంతో కూడా ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటేనే శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయి. వయసు పైబడిన తరువాత అనేక కారణాలరీత్యా ఆహార విషయాల్లోనూ కొన్ని నియమాలు పాటించక తప్పదు. వృద్ధులకు విటమిన్‌డి, కాల్షియం, విటమిన్ బి12, పీచు, పొటా షియం వంటి పోషకాల అవసరం ఎక్కువ. అందుకే వాటికి సంబంధించిన అవగాహన ఉంటే ఆ ఆహారాన్ని తీసుకునే వీలుంటుంది.

వయసు పైబడినవాళ్లు ఎప్పుడూ తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలు, ఆకు కూరలు, చేపలు తగినంతగా తీసుకోవటం ద్వారా విటమిన్‌డి, కాల్షియం పొందవచ్చు. ఇవి ఎముక పుష్టికి దోహదం చేస్తాయి.

చేపలు, సముద్ర ఆహారం, తేలికైన మాంసం నుంచి విటమిన్‌బి12 అందుతుంది.

సాధారణంగా వృద్ధాప్యంలో తప్పనిసరిగా వేధించే సమస్య మలబద్ధకం. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, ముడి బియ్యం లేదా దంపుడు బియ్యం వంటి పొట్టు తీయని ధాన్యం ఎక్కువగా తీసుకుంటే ఆ బాధ నుంచి తేలిగ్గా బయటపడొచ్చు. ఎందుకంటే వీటన్నింటిలోనూ పీచు అధికంగా ఉంటుంది.

పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న పాల పదార్థాలలో వృద్ధులకు అవసరమైన పొటాషియం కూడా ఉంటుంది.

అందరిలాగే వృద్ధులు కూడా నూనె పదార్థాలు, వేపుళ్లు తగ్గించడం మంచిది. ముఖ్యంగా నెయ్యి, డాల్డా వంటి సంతృప్త కొవ్వులు తగ్గించి పొద్దు తిరుగుడు నూనె వంటివి మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

---

## వానాకాలంలో పిల్లలు జాగ్రత్త..!

- ఇపుడిపుడే వర్షాలు ప్రారంభమవుతున్నాయి. వర్షం వస్తే పచ్చదనం పలకరిస్తుంది.. వాతావరణం చల్లబడుతుంది. అయితే ఈ వర్షంతో పాటు రకరకాల వ్యాధులు కూడా పలకరిస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉండే తల్లిదండ్రులు మరీ జాగ్రత్తగా ఉండాలి. వానచినుకుల్లో చిందులేయాలని పిల్లలు తెగ ఆరాటపడతారు. వానలో తడిస్తే మాత్రం జలుబు.. దానివెంటే దగ్గు, జ్వరం వస్తుంది. ముఖ్యంగా వర్షాకాలంలోనే పిల్లలకి వ్యాధులు అతి సులువుగా వ్యాపిస్తాయి. అందుకే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.
- వర్షాకాలం అంటే ఇల్లయినా, పరిసరాలైనా సరే చిత్తడితో కూడుకుని ఉంటాయి. ముందుగా వర్షం నీళ్ల ఇంటిచుట్టూ ఎక్కడైనా ఉండే వాటిని తేసేయాలి. అలాగే ఉంచితే మాత్రం ఈగలు, దోమలకి స్వాగతం పలికినట్లే. తద్వారా పిల్లలకి సులువుగా కలరా, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. అంతేనా అలర్జీలు, ఇన్‌ఫెక్షన్‌లు పిల్లల్ని త్వరగా అటాక్ చేసేది వర్షాకాలంలోనే.



- తడి బట్టలను, తడి టవల్స్‌ను ఇంట్లో ఉంచితే బాక్టీరియా, ఫంగస్ అభివృద్ధి చెందుతుంది. అందుకే వాటిని గాలి తగిలేట్లు ఆరేయాలి.

మృదువైన యాంటీబాక్టీరియా సోప్‌తో కనీసం రోజుకు రెండుసార్లు పిల్లలకి స్నానం చేయించాలి.

- వానాకాలంలో పిల్లలకి మలేరియా వంటి జబ్బులు వచ్చే ప్రమాదముంది. తాగే నీళ్లు కలుషితం కాకుండా చూసుకోవాలి. తాజా ఆహారాన్నే తీసుకోవాలి. వర్షాకాలంలో పిల్లల జీర్ణక్రియ తగ్గుతుంది.
- ఇంటి ఫుడ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ ఆహారంలో అల్లం, పసుసు లాంటి యాంటీఆక్సిడెంట్స్ ఉండేట్లు చూసుకోవటం ఉత్తమం. వేడి ఆహారాన్ని మాత్రమే పిల్లలకి పెట్టాలి. పచ్చిగుడ్డు, ఫ్రూట్ సలాడ్, లస్సీ, బటర్‌మిల్క్‌లకు దూరంగా ఉంచాలి.
- ప్యూరిఫైడ్ నీళ్ల పిల్లలకి తాగించాలి. లేకుంటే నీటిని కాచి వడబోసి తాగించాలి. దీని వల్ల సాధ్యమైనంత వరకు పిల్లల జోలికి వ్యాధులు దాదాపు రావు.
- ఇంట్లోని కూలర్లు, ఫ్లవర్‌వాజ్‌లను శుభ్రంగా ఉంచాలి. ఏ.సి.లను వానాకాలం వాడకపోవటం మంచిది. ఇక పిల్లల పాదాలను శుభ్రంగా ఉంచాలి. దీంతో పాటు పిల్లల షూస్‌ని క్లీన్‌గా ఉంచాలి.
- వర్షాకాలంలో లైట్ కాటన్, లూజ్ క్లోత్స్‌ని పిల్లలకి వేయాలి. పిల్లలు బయట ఆడుకొని వచ్చాక శుభ్రపరచాలి.
- వానాకాలంలో పిల్లల గోర్లలో చేరుకున్న మట్టిని క్లీన్ చేయాలి. ఎందుకంటే పిల్లలు తరచూ వేళ్లను నోట్లో పెట్టుకోవడం వల్ల కడుపునొప్పి సమస్యలు వస్తాయి... మొత్తానికి వానాకాలం వచ్చే వ్యాధుల బారినుండి పిల్లల్ని కాపాడాలంటే ముందు జాగ్రత్తలే శరణ్యం.

---

## అమ్మాయిలూ... ఆలస్యం వద్దు

**గడియారంతో పరుగులు పెట్టందే కెరీర్‌లో దూసుకెళ్లడం కష్టమే! కానీ ఆ క్రమంలో బయొలాజికల్ క్లాక్ దెబ్బతింటుందేమో గమనించారా? మరీ ముఖ్యంగా అమ్మాయిలు ఈ విషయంలో అప్రమత్తంగా లేకపోతే... గర్భధారణ, ప్రసవ సమస్యలు తప్పవు!**

మరీ చిన్న వయసులో 14 నుంచి 18 ఏళ్లలోపు గర్భం దాల్చినా కష్టమే! 30 ఏళ్లు దాటిన తర్వాత గర్భం దాల్చినా క్లిష్టమే! పెళ్లీడుకు తగిన వయసు 20 నుంచి 25 ఏళ్లు. ఈ వయసు కంటే ముందు గర్భాశయం పూర్తిగా వికసించి ఉండదు. గర్భం దాల్చడానికి తగినట్టుగా శరీరం ఎదిగి ఉండదు. 20 నుంచి 25 ఏళ్ల వయసులో నాణ్యమైన అండాలు విడుదలవుతాయి. తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టే వీలుంటుంది. 25 ఏళ్లు దాటినప్పటి నుంచి అండాల నాణ్యత సన్నగిల్లడం మొదలవుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన పిల్లలు కావాలని కోరుకునేవారు 30 ఏళ్లలోపే బిడ్డకు జన్మనివ్వాలి. వ్యక్తిగత కారణాలరీత్యా గర్భం దాల్చడాన్ని వాయిదా వేయాలనుకుంటే, అండాలను ఎగ్ బ్యాంక్‌లో నిల్వ చేసుకోవాలి. ఆ తరువాత అవసరమైనప్పుడు గర్భం దాల్చవచ్చు.

### ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకం

వేళకు నిద్ర, ఆహారం, వ్యాయామం గర్భధారణకు ఉపకరించే అంశాలు. భార్యాభర్తల్లో ఎలాంటి శారీరక అనారోగ్యం లేకపోయినా పిల్లలు కలగకపోవడానికి కొన్ని కారణాలున్నాయి. సమతులాహారం, క్రమం తప్పని వ్యాయామం, రోజుకు 8 గంటల నిద్ర.... వీటిని అనుసరించకపోతే శరీర జీవక్రియలు క్రమం తప్పుతాయి. నెలసరి సమస్యలు తలెత్తుతాయి. అండాల విడుదల అటకెక్కుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు సన్నగిల్లుతాయి. కాబట్టి వేళకు పోషకాహారం తీసుకుంటూ, కంటి నిండా నిద్రపోతూ, రోజుకి కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

### బయొలాజికల్ క్లాక్ దెబ్బతిందా?

పగటి వేళను నిద్రకు కేటాయిస్తూ, రాత్రి వేళ డెస్కులకు అతుక్కుపోయి పని చేసే ఉద్యోగినుల బయొలాజికల్ క్లాక్ అస్తవ్యస్తం అవడం సహజం. ఫలితం... నెలసరి స్రావాల్లో హెచ్చుతగ్గులు, తేదీల్లో తారుమార్లు. బయొలాజికల్ క్లాక్ పనితీరు దెబ్బతింటే శరీరంలో హార్మోన్ల విడుదలలోనూ అవకతవకలు చోటు చేసుకుంటాయి. దాంతో నెలసరి క్రమం తప్పుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు తగ్గుతాయి.

గర్భం నిలవకపోవడం, పదే పదే గర్భస్రావం జరగడం నేటి యువతులు ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య. ఈ సమస్యను వైద్య పరిభాషలో 'ఎంబ్రియో ఎలర్జీ' అంటారు. ఈ ఎలర్జీ కలిగిన వారి శరీరం అండాన్ని రిజెక్ట్ చేస్తుంది. దాంతో గర్భం దాల్చినా నెలసరి ఆగిపోదు. అండం గర్భాశయంలో నాటుకోకపోవడం మూలంగా గర్భం దాల్చినా, నెలసరి స్రావంతో పాటు పిండం బయటకు వచ్చేస్తుంది. ఇలా జరుగుతున్న విషయం ఎవరంతట వాళ్లు గ్రహించలేనంత సహజంగా జరిపోతూ ఉంటుంది. నెలసరి క్రమం తప్పక వస్తున్నప్పటికి, ఎటువంటి గర్భనిరోధక పద్ధతులూ పాటించకుండా ఏడాదిపాటు కాపురం చేసినా పిల్లలు కలగకపోతే వైద్యుల్ని సంప్రతించి ఎంబ్రియో ఎలర్జీ ఉందేమో నిర్ధరించుకోవాలి.



### గర్భం మధుమేహం

గర్భం దాల్చినప్పుడు మధుమేహం తలెత్తితే దాన్ని 'జెస్టేషనల్ డయాబెటిస్' అంటారు. గర్భం దాల్చే సమయానికే మధుమేహం ఉన్నా, లేకపోయినా ఈ స్థితి ఎవరికైనా తలెత్తవచ్చు. మరీ ముఖ్యంగా తల్లితండ్రులకు మధుమేహం ఉంటే, ఆ యువతులు గర్భం దాల్చినప్పుడు, జెస్టేషనల్ డయాబెటిస్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఒకసారి ఈ సమస్యకు గురయితే, ఆ మహిళలు జీవితాంతం మధుమేహంతో బాధపడవలసి ఉంటుంది. పుట్టే బిడ్డ కూడా అధిక బరువుతో పుట్టే అవకాశాలుంటాయి.

### అధిక రక్తపోటు ఉంటే?

అధిక రక్తపోటు ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు కచ్చితంగా రక్తపోటు పెరుగుతుంది. ఇలాంటి మహిళలు కూడా గర్భం దాల్చింది మొదలు వైద్యులను సంప్రతిస్తూ రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. అలాగే మూత్రపిండాలు, కాలేయం పనితీరులను పరిశీలించుకుంటూ ఉండాలి. అధిక రక్తపోటు ఉండి గర్భం దాల్చిన మహిళలకు మూర్ఛ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్తగా మెలగాలి.

### వరుస గర్భస్రావాలు

గర్భం దాల్చిన మూడు వారాల్లోపే కొందరికి గర్భస్రావం అయిపోతూ ఉంటుంది. ఇలాంటప్పుడు గర్భం దాల్చింది మొదలు వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకుంటూ అప్రమత్తంగా ఉండాలి. థైరాయిడ్ స్రావంలో అవకతవకలు, రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువ ఉండడం, క్రోమోజోమల్ డిజార్డర్లు.... మొదలైన సమస్యలు ఉన్నాయేమో వైద్యులు పరీక్షించి తదనుగుణ చికిత్సను అందిస్తారు. 'యాంటీబాడీ సిండ్రోమ్' వల్ల కూడా అబార్షన్లు కలగవచ్చు. ఈ సమస్యలకు చికిత్సలున్నాయి. కాబట్టి వరుసగా గర్భస్రావం అవుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని కలవాలి.

---

## చినుకుల్లో చకచకా!

**వర్షంలో చెప్పులు తడిస్తే చికాకు అనిపిస్తుంది. అలాగని చెప్పులు లేకుండా అడుగు బయట పెట్టలేం. మనకు ఇష్టమైన చెప్పుల్నీ ఈ వర్షాల్లో వేసుకోలేము. ఈ సీజన్‌లో ఎలాంటి చెప్పులు వేసుకోవాలి? పాదాల సంరక్షణ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

**జెల్లీషూస్:** ఒకప్పటి స్టయిలే ఇది! జెల్లీషూస్‌ను కాలేజీ అమ్మాయిలు మొదలుకొని గృహిణుల వరకు అందరూ ఇష్టపడేవారు. అయితే అప్పట్లో భిన్నమైన రంగుల్లో, స్టయిల్స్‌లో దొరికేవి కావు. ఇప్పుడు మార్కెట్‌లో రోజుకొక డిజైన్‌తో దర్శనమిస్తున్నాయివి. జెల్లీషూస్ వర్షాకాలంలో భలే సౌఖ్యం. ఒకవేళ నీళ్లలో తడిచినా ఫర్లేదు. క్షణాల్లో తేమ ఆరిపోతుంది. షూస్‌కు పైన రంధ్రాలు ఉంటాయి కాబట్టి కాళ్లకు గాలిసోకి.. తేమతో వచ్చే ఇన్‌ఫెక్షన్లు రావు. నీళ్లలో నడిచినా షూస్ పాడవ్వవు.

**గమ్‌బూట్స్:** ఈ సీజన్‌లో ఎప్పుడు వర్షం వస్తుందో ఊహించలేము. ఏ లెదర్ చెప్పులో వేసుకుంటే పాడైపోతాయి. స్లిప్పర్స్ అయితే జారే ప్రమాదం ఉంది. అందుకే గమ్‌బూట్స్ తొడిగితే ఏ సమస్యా ఉండదు. ఇవి మెత్తటి ప్లాస్టిక్, ఫైబర్‌లతో తయారవుతాయి. కాబట్టి నీళ్లలో గంటలకొద్దీ నానినా ఏ ఢోకా ఉండదు. రబ్బరుకు నీటిని పీల్చుకునే గుణం ఉండదు. తెగిపోవడమూ అరుదు. ఇంట్లో ఒక జత గమ్‌బూట్స్ ఉంటే మంచిది. వరుసగా వానలు పట్టుకున్నప్పుడు.. ఇవెంతో ఉపకరిస్తాయి. అందులోను వీటి ధర కూడా చాలా చౌక.

**ఫ్లోటర్స్:** వర్షాకాలంలో కాలేజీ అమ్మాయిలు.. తమకు ఇష్టమైన చెప్పులు వేసుకునే అవకాశం ఉండదు. అలాగని వర్షాకాలంలో రబ్బరు చెప్పులు వేసుకోవడమూ ఇష్టం ఉండదు. అందుకే ట్రెండీ, స్టయిల్స్‌ను కోరుకునే వారు ఫ్లోటర్స్‌ను ఎంచుకోవచ్చు. పాదానికి బెల్టు బిగుతుగా ఉంటుంది కాబట్టి.. వేగంగా నడిచేందుకూ ఇబ్బంది ఉండదు.

**యు జెలో శాండిల్స్:** ఒక ప్రత్యేకమైన సింథటిక్‌తో తయారుచేసిన చెప్పల్స్ ఇవి. చూసేందుకు అద్భుతమైన



షైనింగ్‌తో కనిపిస్తాయి. వీటిని ఎంచక్కా వర్షాకాలంలో వాడుకోవచ్చు. జెలోశాండిల్స్‌ను వీలైనంత వరకు వేడి తగిలే ప్రాంతంలో ఉంచకూడదు. బ్రష్‌తో పాలిష్ చేయొద్దు. పొడిబట్టతోనే తుడవాలి. వీటిలో హైహీల్స్ చెప్పులు కొనకపోవడమే మేలు. ఒక్కోసారి జారే ప్రమాదం ఉంది. సల్వార్‌కమీజ్, పంజాబ్‌డ్రెస్, జీన్స్‌ప్యాంట్లలోకి జెలో శాండిల్స్ అదుర్స్!

**ఆక్వావేవ్ వాటర్ షూస్:** తొడుక్కోవడం, వదలడం బహు తేలిక. వర్షాకాలంలో సముద్రతీర ప్రాంతాల్లోని బీచ్‌లు లేదంటే నదుల వద్దకు వెళ్లినప్పుడు, స్విమ్మింగ్ పూల్స్ దగ్గరా ఎంతో ఉపకరిస్తాయి. ఈ షూస్‌తో మెత్తటి ఇసుకలోను, తడిమట్టిలోను నడవడం సులభం. షూస్ అడుగుభాగంలోని రబ్బర్ టెక్చర్ వల్ల నడకకు పట్టు లభిస్తుంది. జారిపడే అవకాశమే ఉండదు.

**ఫ్లిప్‌పాప్:** మనం రోజు వేసుకునే స్లిప్పర్స్‌లాంటివే ఇవి. మన చెప్పుల స్టాండ్‌లో.. ఫ్లిప్‌పాప్ చెప్పులు సైతం ఒక జత తప్పనిసరి. వర్షంలో టక్కున బయటికి వెళ్లాల్సి వస్తే.. వీటిని వేసుకోవచ్చు. ఇంట్లోనూ వాడుకోవచ్చు. కేవలం వర్షాకాలంలోనే కాకుండా అన్ని సీజన్లలోను ఆల్‌ఇన్‌వన్‌లా పనికొస్తాయి.

### ఎలాంటివి వేసుకోకూడదు?

వర్షాకాలంలో కాన్వాస్ షూస్ జోలికి వెళ్లకండి. తడిపట్టుకుంటే ఒక పట్టాన వదలవు. మూడునాలుగుసార్లు వర్షంలో తడిస్తే ఇక పనికిరావు. పడేయాల్సిందే!

ఫార్మల్ షూస్, లెదర్ షూస్‌లను కూడా వాడకపోవడం మేలు. తోలుతో తయారైనవి కాబట్టి నీళ్లకు తడిస్తే త్వరగా దెబ్బతింటాయి. అందులోను దుర్వాసనను వెదజల్లుతాయి. తద్వార ఇన్ఫెక్షన్లు రావొచ్చు.

సాక్స్‌లు లేని షూకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షంలో సాక్సులు నానిపోయి.. చికాకు తెప్పిస్తాయి. తడి వల్ల కాళ్లు నవ్వలుపెట్టి.. ఎర్రటి నీటి బొబ్బలు వచ్చే ప్రమాదం ఉంది. హైహీల్స్ అస్సలు వేసుకోవద్దు. వర్షంలో రోడ్లు తడిచిపోతాయి. సహజంగానే హైహీల్స్ చెప్పులతో నడకే ఇబ్బంది. అలాంటిది వర్షాల్లో జారే ప్రమాదం లేకపోలేదు.

# తలైవా నువ్వు సూపర్...

- అభిమానికి అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన రజనీకాంత్
- పేదల కోసం రూ.5కే పరోటా అమ్ముతున్న అభిమానిని కలిసిన రజనీకాంత్
- అభిమాని సేవను మెచ్చి బంగారు గొలుసును బహుమతిగా అందించిన తలైవా
- ప్రస్తుతం 'జైలర్ 2' సినిమా పనుల్లో బిజీగా ఉన్న సూపర్ స్టార్
- ఏప్రిల్ నుంచి సిబి చక్రవర్తి దర్శకత్వంలో కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం
- కమల్ హాసన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం





సూపర్‌స్టార్ రజనీకాంత్ తన పెద్ద మనసును మరోసారి చాటుకున్నారు. సమాజానికి సేవ చేస్తున్న ఓ వీరాభిమానిని ప్రత్యేకంగా అభినందించి, అతనికి విలువైన బహుమతిని అందించి వార్తల్లో నిలిచారు. పేదల ఆకలి తీర్చాలనే గొప్ప సంకల్పంతో అతి తక్కువ ధరకే ఆహారం అందిస్తున్న అభిమాని పట్ల ఆయన తన అభిమానాన్ని చూపించారు.

వివరాల్లోకి వెళితే, మధురైకి చెందిన రజనీ శేఖర్ అనే వ్యక్తి సూపర్‌స్టార్‌కు వీరాభిమాని. ఆయన తన హోటల్‌లో పేదల కోసం కేవలం 5 రూపాయలకే పరోటాను విక్రయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రజనీకాంత్, శేఖర్‌ను, అతని కుటుంబాన్ని చెన్నైలోని తన నివాసానికి ఆహ్వానించారు. శేఖర్ చేస్తున్న మంచి పనిని మనస్ఫూర్తిగా ప్రశంసించి, ప్రోత్సాహకంగా అతనికి ఒక బంగారు గొలుసును బహుమతిగా ఇచ్చారు. ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోలను రజనీకాంత్ సన్నిహితులు సోషల్ మీడియాలో పంచుకోగా, అవి ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. రజనీకాంత్ సేవాగుణాన్ని నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, రజనీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' చిత్రం పనుల్లో నిమగ్నమై ఉన్నారు. మరోవైపు, తన తదుపరి చిత్రం గురించిన కీలక అప్‌డేట్‌ను కూడా అభిమానులతో పంచుకున్నారు. ఇటీవలే పొంగల్ పండుగ సందర్భంగా తన ఇంటి వద్దకు వచ్చిన అభిమానులతో మాట్లాడుతూ, సిబి చక్రవర్తి దర్శకత్వంలో తన కొత్త సినిమా షూటింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని స్వయంగా వెల్లడించారు. ఇది ఒక పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

చతలైవర్173 అనే వర్కింగ్ టైటిల్‌తో రానున్న ఈ చిత్రాన్ని విఖ్యాత నటుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తుండటం విశేషం. వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు మొదట సుందర్ సి దర్శకత్వం వహించాల్సి ఉండగా, ఆయన తప్పుకోవడంతో సిబి చక్రవర్తి చేతికి వచ్చింది. 'ప్రతి కుటుంబంలో ఒక హీరో ఉంటాడు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

# అనిల్ రావిపూడికి స్పోర్ట్ కారు గిఫ్ట్‌గా ఇచ్చిన చిరంజీవి...






బ్రాండ్ న్యూ రేంజ్ రోవర్ స్పోర్ట్ కారును బహూకరించిన మెగాస్టార్
'మన శంకరవర ప్రసాద్' సినిమా భారీ విజయం సందర్భంగా ఈ కానుక
రూ.292 కోట్లకు పైగా వసూళ్లతో ఆల్-టైమ్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన
సక్సెస్ సెలబ్రేషన్స్ నైట్‌లో ఈ సర్‌ప్రైజ్ ఇచ్చిన చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి తన చిత్ర దర్శకుడు అనిల్ రవిపూడికి ఓ విలువైన బహుమతి ఇచ్చి సర్‌ప్రైజ్ చేశారు. ఇటీవల వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'మన శంకరవర ప్రసాద్' సినిమా ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన సందర్భంగా, అనిల్‌కు చిరంజీవి సరికొత్త రేంజ్ రోవర్ స్పోర్ట్ కారును బహూకరించారు.

సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.292 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి, తెలుగు సినీ పరిశ్రమలో ఆల్-టైమ్ బ్లాక్‌బస్టర్‌గా, చిరంజీవి కెరీర్‌లోనే అతిపెద్ద హిట్‌గా నిలిచింది. ఈ భారీ విజయాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సెలబ్రేషన్ నైట్‌లో చిరంజీవి ఈ సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అనిల్ రవిపూడికి అందించారు.

గతంలో అనిల్ రవిపూడి పుట్టినరోజు సందర్భంగా కూడా చిరంజీవి ఓ ఖరీదైన వాచ్‌ను బహుమతిగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో ఏకంగా లగ్జరీ కారునే బహుమతిగా ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. చిత్ర పరిశ్రమలో ఇలాంటి ఖరీదైన బహుమతులు అరుదుగా ఉంటాయి. దర్శకుడి ప్రతిభను, సినిమా విజయాన్ని పురస్కరించుకుని చిరంజీవి ఇచ్చిన ఈ మెగా గిఫ్ట్ ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# చిరు, వెంకీ మాస్ స్టెప్పులు..

'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలోని 'అదిరిపోద్ది సంక్రాంతి' సాంగ్ విడుదల

భీమ్స్ సంగీతంలో కాసర్ల శ్యామ్ రాసిన మాస్ గీతం

సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారిన మెగా విక్టరీ సాంగ్




అగ్ర కథానాయకులు మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ కలిసి తెరపై కనిపిస్తే అభిమానులకు కనుల పండుగే. అలాంటిది వారిద్దరూ కలిసి మాస్ స్టెప్పులేస్తే ఆ సందడి రెట్టింపు అవుతుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ సినిమాలో ప్రత్యేక పాత్రలో కనిపించిన వెంకటేశ్.. చిరంజీవితో కలిసి 'అదిరిపోద్ది సంక్రాంతి' అనే పాటలో సందడి చేశారు. తాజాగా ఈ 'మెగా విక్టరీ మాస్ సాంగ్' పూర్తి వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది.

సంక్రాంతి కానుకగా విడుదలై ఘన విజయం సాధించిన ఈ చిత్రంలో చిరు, వెంకీ కలిసి చేసిన ఈ ప్రత్యేక గీతం కీలక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన ఊపునిచ్చే సంగీతానికి, గీత రచయిత కాసర్ల శ్యామ్ మాస్ పల్స్ తెలిసిన సాహిత్యాన్ని అందించారు. గాయకులు నకాశ్ అజీజ్, విశాల్ దద్లానీ తమ ఎనర్జిటిక్ గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. థియేటర్లలో అభిమానులను ఉర్రూతలూగించిన ఈ పాట పూర్తి వీడియో కోసం ఎదురుచూస్తున్న వారికి చిత్ర యూనిట్ ట్రీట్ అందించింది.

ప్రస్తుతం ఈ ఫుల్ వీడియో సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఇద్దరు లెజెండ్స్ మధ్య కెమిస్ట్రీ, వారి గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ అద్భుతంగా ఉన్నాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'అదిరిపోద్ది సంక్రాంతి' అంటూ తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు.

## అభిషేక్ శర్మ (20 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 68 నాటౌట్)

## మూడో టీ20లో కివీస్‌పై భారత్ ఘనవిజయం



# అభిషేక్ వైల్డ్‌ఫైర్

**గువాహటి:** టీ20 వరల్డ్‌కప్ ఆరంభానికి ముందు టీమిండియా ఆడుతున్న తీరు ప్రత్యర్థి జట్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్నదనడంలో సందేహం లేదు. శుక్రవారం 209 పరుగుల ఛేదనను భారత్ 15.2 ఓవర్లలో ముగించి వహ్వా అనిపించింది. ఇక ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో 154 పరుగుల లక్ష్యాన్ని అంత సులువుగా వదులుతారా?.. అభిషేక్ శర్మ (20 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 68 నాటౌట్), సూర్యకుమార్ (26 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 57 నాటౌట్) సునామీ ఇన్నింగ్స్‌తో కేవలం పది ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించ దం విశేషం. ఇరు జట్లు కనీసం డ్రింక్ విరామం కూడా తీసుకోలేదంటే వీరి విధ్వంసహోరు అర్థమవుతుంది. 8 వికెట్ల తేడాతో నెగ్గిన భారత్ మరో రెండు మ్యాచ్‌లుండగానే 3-0తో సిరీ?సను దక్కించుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కివీస్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 153 పరుగులు చేసింది. ఫిలిప్స్ (48), చాప్‌మన్ (32), శాంట్నర్ (27) మాత్రమే రాణించారు. బుమ్రాకు మూడు, బిష్ణోయ్, హార్దిక్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో భారత్ 10 ఓవర్లలో 2 వికెట్లకు 155 పరుగులు చేసి నెగ్గింది. ఇషాన్ (13 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 28) రాణించాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా జస్‌ప్రీత్ బుమ్రా నిలిచాడు.

### ఏమా బాదుడు?:

ఓ మాదిరి ఛేదనలో కివీస్ బౌలర్లకు ఓపెన్ అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ చుక్కలు చూపించారు. ఉన్నకాసేపు ఇషాన్ సైతం బ్యాట్ ఝుళిపించడంతో స్కోరుబోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఇన్నింగ్స్ మొదటి బంతికే ఓపెనర్ శాంసన్‌ను పేసర్ హెన్రీ గోల్డెన్ డకౌట్ చేసినా.. ఇషాన్ వచ్చీ రావడంతోనే 6,6,4తో తొలి ఓవర్‌లోనే 16 రన్స్ అందించాడు. అటు అభిషేక్ తానెదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచి మరింత ఊపు తెచ్చాడు. నాలుగో ఓవర్‌లో ఇషాన్ వెనుదిరిగాక సూర్య ప్రతాపం ఆరంభమైంది. ఆరో ఓవర్‌లో అభిషేక్ 4,4,6తో 14 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేయగా.. అదే ఓవర్‌లో సూర్య సిక్సర్‌తో జట్టు పవర్‌ప్లేలో 94/2 స్కోరుతో అదరగొట్టింది. పదో ఓవర్‌లో సూర్య 6,4,4తో 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేయడమే కాకుండా మ్యాచ్‌ను కూడా ముగించాడు.

### తడబాటుతో ఆరంభం:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్ భారత బౌలర్ల ధాటికి పరుగుల కోసం చెమటోడ్చింది. మధ్య ఓవర్లలో కాస్త ఫర్వాలేదనిపించినా, ఆరంభంతో పాటు డెత్‌ఓవర్లలో చతికిలపడింది. బిష్ణోయ్, బుమ్రా కట్టడి చేశారు. దీంతో అతికష్టంగా 150 రన్స్ దాటగలిగింది. ఫిలిప్స్, చాప్‌మన్ మాత్రమే దీటుగా ఎదుర్కొన్నారు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ కాన్వే (1)ను పేసర్ హర్షిత్, రెండో ఓవర్‌లో రచిన్ (4)ను హార్దిక్ దెబ్బతీశాడు. కాసేపటికే ఓపెనర్ సీఫర్ట్ (12)ను బుమ్రా బౌల్డ్ చేయడంతో పవర్‌ప్లేలో కివీస్ 36/3 స్కోరుతో దయనీయంగా కనిపించింది. ఈ దశలో ఫిలి?ప్సకు చాప్‌మన్ జత కలిశాడు. అయితే ఈ జోడీ జాగ్రత్తగా ఆడడంతో 5-8 ఓవర్ల మధ్య కనీసం ఫోర్ కూడా నమోదు కాలేదు. కానీ కుల్దీప్ వేసిన ఇన్నింగ్స్ 9వ ఓవర్‌లో చాప్‌మన్ 6,4 ఫిలిప్స్ 6తో 19 రన్స్ సమకూరాయి. చక్కగా కుదురుకున్న ఈ జోడీని బిష్ణోయ్ విడదీశాడు. 12వ ఓవర్‌లో తను చాప్‌మన్‌ను అవుట్ చేయడంతో నాలుగో వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే మిచెల్ (14), ఫిలిప్స్ వరుస ఓవర్లలో వెనుదిరగ్గా కివీస్ కష్టాలు ఆరంభమయ్యాయి. శాంట్నర్ బ్యాట్ ఝుళిపించినా సహకారం కరువైంది. చివరి ఐదు ఓవర్లలో జట్టు నాలుగు వికెట్లు కోల్పోయింది.




### స్కోరుబోర్డు:

న్యూజిలాండ్: కాన్వే (సి) హార్దిక్ (బి) హర్షిత్ 1, సీఫర్ట్ (బి) బుమ్రా 12, రచిన్ (సి) బిష్ణోయ్ (బి) హార్దిక్ 4, ఫిలిప్స్ (సి) ఇషాన్ (బి) బిష్ణోయ్ 48, చాప్‌మన్ (సి) శాంసన్ (బి) బిష్ణోయ్ 32, మిచెల్ (సి) ఇషాన్ (బి) హార్దిక్ 14, శాంట్నర్ (సి) అభిషేక్ (బి) బుమ్రా 27, జేమిసన్ (బి) బుమ్రా 3, హెన్రీ (రనౌట్) 1, సోధీ (నాటౌట్) 2, డఫీ (నాటౌట్) 4; ఎక్స్‌ట్రాలు: 5, మొత్తం: 20 ఓవర్లలో 153/9. వికెట్ల పతనం: 1-2, 2-13, 3-34, 4-86, 5-112, 6-112, 7-132, 8-134, 9-144. బౌలింగ్: హర్షిత్ 4-0-35-1, హార్దిక్ 3-0-23-2, బిష్ణోయ్ 4-0-18-2, బుమ్రా 4-0-17-3, కుల్దీప్ 3-0-32-0, దూబే 2-0-24-0.

భారత్: అభిషేక్ (నాటౌట్) 68, శాంసన్ (బి) హెన్రీ 0, ఇషాన్ (సి) చాప్‌మన్ (బి) సోధీ 28, సూర్య (నాటౌట్) 57; ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 10 ఓవర్లలో 155/2. వికెట్ల పతనం: 1-0, 2-53. బౌలింగ్: హెన్రీ 2-0-28-1, డఫీ 2-0-38-0, జేమిసన్ 1-0-17-0, సోధీ 2-0-28-1, శాంట్నర్ 2-0-28-0, ఫిలిప్స్ 1-0-16-0.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154